ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు : fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 123 పేజీలు: 10+4 వెల: 6.50


### జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?

5లో

### 24 గంటల్లో 1430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం



## ఐపిఎల్ విజేత ఆర్సీబీ

### ఫలించిన 18 యేళ్ల నిరీక్షణ

2లో

### కప్పును ముద్దాడిన రాయల్ ఛాలెంజర్స్

### 6 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

### తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం

### పిపిపి విధానంలో రహదార్ల విస్తరణ

### జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారుల అనుసంధానం

### పోర్టుల నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు



మంగళవారం పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జువ్వల దిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు నిర్దేశించారు.. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని అన్నారు. వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పోర్టుల ఆపరేషన్ మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా...ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**గిరిజన ప్రాంతాల్లో హెలీ పోర్టులు**

రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. >>2

## తుని కేసుపై అప్పీలుకు వెళ్లం: ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** తుని కేసుకు సంబంధించి ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తుని కేసు తిరగదోడే ఉద్దేశం లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. తుని కేసు కొట్టేస్తూ రైల్వేకోర్టు ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచనలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఫైల్ నడిచిందనే విషయంపై సర్కార్ ఆరా తీసింది. కేసుపై ఆర్‌పిజి సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులను ప్రభుత్వ వెల్లడించనున్నది.

## ఇంజనీరింగ్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య

**రాజమహేంద్రవరం, సిటీ జూన్ 3(ప్రభాతవార్త):** రాజానగరం సమీపంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పరుచూరి ప్రగతి (19) వసతిగృహం గదిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన జరిగింది. ఈమె నెల్లూరు జిల్లా నర్సాపురం మండలం గుడ్లూరుకు చెందిన విద్యార్థినిగా పోలీసులు తెలిపారు. సంఘటనా సమయంలో వసతిగృహంలో ప్రగతి ఒక్కత్తే ఉందని రూమ్మేట్స్ బి.టెక్ రెండో సంవత్సరానికి చెందిన వారు కావడంతో వారింకా వసతిగృహానికి రాలేదు. సోమవారం నుంచి రెండొవ సెమిస్టర్ తరగతులు ప్రారంభంకావడంతో ప్రగతి స్వగ్రామం నుంచి ఆదివారమే వసతిగృహానికి చేరుకుంది. మొదటి సెమిస్టర్‌లో నాలుగు పరీక్షలు ఫెయిల్ అయ్యానని, దాంతో మానసికంగా ఆందోళనగా ఉందని, అంతేగాక ఒంటరితనం ఫీలవుతున్నానని తల్లిదండ్రులను జాగ్రత్తగా ఉండమని రాసిన ఆత్మహత్య లేఖ సంఘ >>2

## మెగా డిఎస్సీని ఆపలేం..

### రాత పరీక్షలు నిలిపి వేయలేమన్న హైకోర్టు

### 'స్టే' కోరుతూ వేసిన అనుబంధ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మెగా డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ఆధారంగా ఈ నెల 6నుంచి నిర్వహించనున్న రాత పరీక్షలను నిలిపివేయడానికి (స్టే) హైకోర్టు నిరాకరించింది. పరీక్షలపై స్టేవిధించాలని కోరుతూ దాఖలైన అనుబంధ పిటీషన్లను కొట్టేసింది. డిఎస్సీ పరీక్షల నిర్వహణను నిలిపి వేయడానికి సహేతుకమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొంది. విస్తృత ప్రజాప్రయోజనాలు, డీడీకెస్సీ పరీక్షలను నిర్వహించే ప్రక్రియ తుది దశలకు చేరుకున్న నేపథ్యంలో స్టేఇవ్వలేమంది. హాల్‌టిక్కెట్లు జారీ చేయడం, పరీక్ష నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారని గుర్తుచేసింది. ఉద్యోగాల భర్తీ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని స్పష్టం చేసింది. అత్యవసరంగా (హౌస్ >>2

## మంగినపూడి బీచ్‌లో రేపటి నుంచి

# మసులా ఉత్సవాలు

### జాతీయ స్థాయిలో అద్భుతంగా నిర్వహిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర



మంగళవారం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో నిలిచిపోయే విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా ఉత్సవాలను ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జాతీయ స్థాయిలోఅత్యద్భుతంగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆయన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో మసుల ఉత్సవాల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ఈనెల 5, 6, 7, 8 తేదీలలో 4 రోజులపాటు మంగినపూడి బీచ్‌లో 'మసుల ఫెస్ట్ 2025' నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద ఉత్సవంగా పర్యాటక పురోభివృద్ధి దిశగా అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా జల క్రీడలు, సాహస క్రీడలు, వినోద కార్యక్రమాలు, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి జాతీయ క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలలో 24 రాష్ట్రాల నుండి స్త్రీ, పురుష క్రీడాకారుల బృందాలు పాల్గొంటున్నాయన్నారు. కయాకింగ్ జల క్రీడలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా మంగినపూడి బీచ్‌లో నిర్వహిస్తున్నామన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి ఉత్తమ క్రీడాకారులు 2000 మంది వస్తున్నారన్నారు.ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు మసులా వుత్సవాలు ప్రారంభిస్తామని, అందులో భాగంగా 60 అడుగుల అమరావతి అసెంబ్లీ టవర్‌ను పోలిఉన్న ముఖద్వార నిర్మాణాన్ని తొలుత ప్రారంభిస్తామన్నారు. తదుపరి 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేస్తామన్నారు. అదే రోజు సాయంత్రం వివిధ రకాల ప్రదర్శనశాలలు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రస్థాయిలో పలువురు ప్రముఖులు రాబోతున్నారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, ఇతర ప్రముఖులను, వివిధ రాష్ట్రాల ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించామన్నారు. ఇందు కోసం 2కె రన్ నిర్వహించామన్నారు. ఈ పరుగులో భైరవం చిత్ర యూనిట్ నారా రోహిత్, మంచు మనోజ్ , బెల్లం కొండ సాయి శ్రీనివాస్, దర్శకులు పాల్గొంటున్నారన్నారు. వినోద కార్యక్రమాలు ఈనెల 6 వ తేదీ సాయంత్రం నుండి మొదలవుతాయన్నారు. ప్రముఖ సంగీత కళాకారులు, సినిమా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

తెలుగు సంస్కృతి ప్రతిబింబించే విధంగా కలంకారి వస్త్రాలు, ఏటికొప్పాక వస్తువులతో పాటు 100 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా పలు రకాల వంటకాలను ప్రదర్శనశాలల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవాల్లో 25 వీడియో కెమెరాలు, వినియోగించి అత్యద్భుతంగా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సముద్రస్నానంచేసేపర్యాటకులకు ఎలాంటి >>2



## అమరావతిలో భారీగా

# 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు

### రూ. 3673 కోట్లతో నిర్మాణం: మంత్రి నారాయణ


**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్1 టెండర్లను ఖరారు చేస్తూ సిఆర్డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రూ.882 కోట్లతో నిర్మించే జిఎడి టవర్ నిర్మాణాన్ని ఎన్‌సిసి, రూ.1,487 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్1 2 నిర్మాణాన్ని షాపూర్జీ అండ్ పల్లంజీ మరియు రూ.1,304 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్3 4 నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీలు దక్కించుకున్నాయని, త్వరలో నిర్మాణ పనులను కూడా ఆయా కంపెనీలు ప్రారంభిస్తాయని "ఎక్స్' వేదికగా నారాయణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సిఆర్డిఎ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. ప్రజలు పలు చోట్లకు తిరుగకుండా ప్రజా పరిపాలన సులువుగా ఉండేందుకై పరిపాలన అంతా ఒకేచోట జరిగే విధంగా ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల నిర్మాణాల పనులు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రెండో దశలో 40 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్‌కు చర్యలు. హైదరాబాదులో నిర్మించిన శంషాబాద్ ఎయిర్ పోర్టు తరహాలో అమరావతిలో ఐదు వేల ఎకరాల్లో అంతర్జాతీయ ఎయిపోర్టును, 2,500 ఎకరాల్లో స్మార్టు ఇండస్ట్రీస్‌ను మరియు మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా సిటీని నిర్మించేందుకు దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాల్సి ఉందని మంత్రితెలిపారు. ఇందుకు కావాల సిన భూమిని రైతుల నుండి భూసేకరణ చేయాలా లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేవకరించాలా అనే నిర్ణయాన్ని ఇప్పటి వరకూ తీసుకోవడం జరగలేదన్నారు. ఇందుకై గ్రామసభలు నిర్వహిస్తూ రైతుల అభిప్రాయాన్ని సేవకరించడం జరుగుచున్నదన్నారు. ఈ గ్రామసభలో రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గుచూపుతున్నారని, ఇప్ప >>2

## సోదాలు సరే..

# చర్యలేవి?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందనే చందంగా హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో తొలిసారిగా పదినెలల క్రిందట ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వరుసగా చేసిన సోదాల వివరాలు ఏమయ్యాయనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.

మొన్నటికిమొన్న మళ్లీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఏకంగా గత ఐదేళ్లలో తులాభారంలో కోట్లాది రూపాయలు స్కామ్ జరిగిందని, ఆ నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం తెలిసిందే. గత విచారణలో ఎంత వరకు అక్రమాలు జరిగాయి? ఏమిటనేది పూర్తిస్థాయిలో బయటకు రాలేదు. పైగా మళ్లీ ఇప్పుడు తులాభారం అక్రమాలు ఏమిటనేది ఉద్యోగవర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలుగా సమర్పించే కోట్లరూపాయలు నిధులు వడ్డీకాసులవాని ఖజానాకు చేరుతాయి. ఈ ఖజానా నుండి గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో నిధులు దుబారా చేశారని, లెక్కకు మించి ఇంజనీరింగ్ పనులకు నిధులు కేటాయించారనే ఆరోపణలపై రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గతంలో అధికారులు సోదాలు చేశారు. టిటిడిలో నిధుల దుబారాపై, ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని, శ్రీవాణి దర్శనాలతోబాటు ఆర్జితసేవల టిక్కెట్లు వ్యాపారంపై అందిన ఫిర్యాదులతో విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు,ఐదారుగురు సిఐలు గతంలోనే తిరుమల జెఇఒ కార్యాలయం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో వరుస తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గత ఐదేళ్లలో టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా (2019-2023జులై వరకు) వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిధులు ఏమేరకు ఖర్చుచేశారు, ఇంకా జరగాల్సిన పనులు ఏవి?2023 ఆగస్టులో నూతనంగా ఏర్పాటైన టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిదులు, ఏఏ పనులకు ఎంతమేరకు నిధులు తరలించారు అనేకోణంలో ఈ తనిఖీలు జరిగాయనేది సమాచారం. 2023-24లో తక్కువకాలంలోనే ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 1,500 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినట్లు రికార్డుల ద్వారా గుర్తించారు. అయితే సాధారణంగా ప్రతి ఏటా ఇంజనీరింగ్ పనులకు కేటాయించే బడ్జెట్ నిదులు ఎంత?ఆ ఐదారు నెలల్లో కేటాయింపులు ఎన్ని >>2



# తెనాలిలో 'గంజాయ్లు సుడిగాలి!

### జగన్ పర్యటనలో నిరసనల హోరు..

### పరామర్శను అడ్డుకున్న దళిత సంఘాలు..

### ఐతానగర్ ఉదంతంపై తీవ్రవిమర్శలు..



**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** ఆంధ్రా పారిస్,కళల కాణాచి 'తెనాల్లి.. ప్రస్తుతం రాజకీయ నిప్పుల కుంపటిగా మారింది. అధికార,ప్రతిపక్ష పార్టీల రాజకీయ కేళికి, బలా,బలాల వ్యవహాళికి వేదికైంది. వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మంగళవారం తెనాలి పర్యటనకు రావడంతో తీవ్ర ఉద్రిక్త,ఉద్విగ్న పరిస్థితులకు లోనైంది. వై.ఎస్.జగన్ పరామర్శ పర్యటనకు,ప్రత్యామ్నాయంగా దళిత సంఘాల ధర్నాలు, రాస్తారోకోలు, మానవహారాలు, నిరసనలు పట్టణ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. విపక్ష,అధికారపక్ష నేతల పరామర్శలతాకిడికి తెనాలిజనాలకు ప్రశాంతత కరువై అసహనం తప్పడం లేదు. ఇక్కడి ఐతానగర్‌లో ఇటీవల వెలుగుచూసిన పోలీసు లాఠీల విన్యాసం ఇరు పార్టీల రాజకీయ లబ్ధికి ఆయాచిత వరమైంది.

**ఎక్కడైనా..బడుగుల బిడ్డలే బలిపశువులు**

అమెరికాలోని మిన్నియాపాలిస్‌లో ఐదేళ్ల క్రితం జరిగిన జార్జి ఫ్లూయిడ్ ఉదంతం అయినా.. తెనాలిలోని ఐతానగర్ ఇటీవలి తాజా ఉదంతం అయినా.. బడుగుల బిడ్డలే బలిపశువులు అనేది మరోమారు రుజువైంది. ఐదేళ్ల క్రితం ఇదే రోజుల్లో అమెరికా మిన్నెసోటా..మిన్నియాపాలిస్‌లో నల్లజాతి యువకుడు జార్జి ఫ్లూయిడ్‌పై అక్కడి శ్వేతజాతి పోలీసులు మెడలు వంచి.. అదుపులో తీసుకునే క్రమంలో ఊపిరాడక చనిపోయాడు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనం కల్గించిన ఈ ఉదంతం ప్రభావం అప్పటి ట్రంప్ సర్కారు ఓటమికి కారణమైంది. నల్లజాతీయుడి చావుకు కారణమైన పోలీసు అధికారికి 22 ఏళ్ల కఠిన జైలు శిక్షను అక్కడి న్యాయస్థానాలు విధించాయి. గంజాయి నేరాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులను తెనాలి పోలీసులు బహిరంగంగా, అత్యంత అమానవీయంగా దండించిన వీడియోలు ఆలస్యంగా వెలుగుచూసి.. సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ గావడంతో.. ఆ అమానుషం తెలుగు రాష్ట్రాలో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది.

**రాష్ట్రాన్ని గడగడలాడిస్తున్న గంజాయి నేరాలు**

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతాల్లో పండించిన గంజాయితో పాటు, గిరిజన ప్రాంతాల నుంచి పలుమాదక ద్రవ్యాలను.. ఆ తరహా మాఫియా వివిధ ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా చేర్చి, యువతను, ముక్కు పచ్చలారాని విద్యార్థులను వ్యవసనపరులుగా మారుస్తున్న ఉదంతాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం. ఓ మాటలో చెప్పాలంటా గంజాయి నేరాలు స్థానిక శాంతి భద్రతలను అతలాకుతలం చేస్తున్నాయి. పట్టణాలు, నగరాలతో నిమిత్తం లేకుండా, గ్రామీణప్రాంత యువతరంసైతం గంజాయికిబానిసలుగా మారడంతో అనేకానేక నేరపూరిత సంఘటనలు తరుచూవెలుగు చూస్తు >>2



## మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి..

### కమల్ హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు

### చెప్పను.. నా సినిమాను కర్ణాటకలో విడుదల చేయను - మొండికేసిన కమల్




మంగళవారం యోగాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనిత

# పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోం దని సిఎం చంద్రవాబు నాయుడు స్పష్టం చేసారు పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా.. ఈ సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద అనాఉ. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్ గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు ప్రత్యేకంగా మన పర్యాటక ప్రాంతాలకు విస్తృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి.. ప్రస్తుత వత్తిడి జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృఢ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగా ను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు..ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం సన్నద్ధతపై ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. మంత్రులు నారా లోకేష్ కందుల దుర్గేష్ వంగలపూడి అనిత డోలా బాలవీరాంజనేయస్వామి సత్యకుమార్ యాదవ్ సీఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. అధికారులు ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రిం చడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచ వ్యాప్తంగా తమ అనుభవాలను యోగా ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు.

**ఎపికి ప్రపంచంలో ఒక గుర్తింపు...**

ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచిరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుందన్నారు.

# సోదాలు సరే.. చర్యలేవి?

>> వందలకోట్లరూపాయలు అనే కోణంలో విజిలెన్స్ అధికారులు ఆరా తీసి కొన్ని రికార్డులు, ఆధారాలు కూడా సేకరించారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయల వరకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేసే అర్హత టిటిడి ఇఒకు ఉంది. ఆ పై నిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు. అయితే గత ఐదేళ్ళవైసిపి పాలనలో,పాలకమండలిలో పూర్తిగా టిటిడిలో తనదైన రీతిలో సర్వంతానై వ్యవహరించిన ఓ అధికారి చెప్పిందే వేదంగా బోర్డు కూడా బడ్జెట్ నిధులు కేటాయింపులు జరిగినట్లు విజిలెన్స్ ఆరాలో తేలింది. అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరగడం, ఆపై విచ్చలవిడిగా ఖర్చుచేశారనే ఒక అంచనాకు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారనేది అప్పట్లోనే గుప్పుమంది.

**నిధులు దుబారా ఎవరి మెడకు చుట్టుకోనుందో!?:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో బాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకల ద్వారా టిటిడి వార్షిక ఆదాయం గణిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5,141.74కోట్ల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఇందులో ఒక్క హుండీద్వారానే 1,611కోట్ల రూపాయలు రాబడి వస్తుందని అంచనావేశారు. ఇంజనీరింగ్ పనులకు 350కోట్ల రూపాయలు కేటాయించేలా అంచనా తయారుచేసిన విషయం విదితమే. గతంలో 100కోట్ల నుండి 150కోట్ల రూపాయల వరకు ఉండే ఇంజనీరింగ్ కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ఏకంగా 350కోట్ల రూపాయలుకు పెంచడం కూడా గతంలో దుమారం రేపింది. తిరుపతి అలిపిరి వద్ద నూతన ంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికి 11.05కోట్ల రూపాయలు టెండర్లు ఆమోదించడం, తిరుపతి రేణిగుంటరోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు 15.12కోట్లు రూపాయలు మంజూరు, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయంవరకు జాతీయరహదారికి నాలుగులేన్లరోడ్డుకు 21.10కోట్లతో టెండర్లుఆమోదం, స్విమ్స్‌లో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి 74.24కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ ఆస్పత్రి భవనాల ఆదునీకరణకు, పునర్నిర్మాణానికి మూడేళ్ళలో దశలవారీగా 197కోట్ల రూపాయలు అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టింది.

# ఐపిఎల్ విజేత ఆర్సీబీ

**అహ్మదాబాద్,జూన్ 3:** ఐపిఎల్ 18వ సీజన్ విజేతగా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. పంజాబ్‌కింగ్స్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఆల్‌రౌండ్ ట్యాలెంట్‌ను చూపించి విజయంసాధించింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీకి ఐపిఎల్ ఛాంపియన్‌ట్రోఫీ దక్కింది. గతంలో మూడుసార్లు ఫైనల్‌వరకూ వెళ్లినా ట్రోఫీ చేజిక్కించుకోలేదు. నాలుగో ప్రయత్నంలో సాధించింది. పంజాబ్‌కింగ్స్‌పై ఆరు పరుగుల తేడాతో ఆర్సీబీ కప్పును గెలుచుకుంది. ఆర్సీబీ కెప్టెన్ రజత్‌పటీదార్‌జట్టు అభిమానుల్లో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ ఐపిఎల్‌లోనూ కింగే అని నిరూపించాడు. మొన్నటివరకూ తన కెరీర్‌లో వెలితిగా ఉన్న ఐపిఎల్‌ట్రోఫీని కూడా తాను టీమ్‌లో ఉండగానే తన జట్టు సొంచేసుకుంది. 191 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కింగ్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 184 పరుగుల మాత్రమేచేసింది. శశాంక్‌సింగ్ 30 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లుకూడా చేసి బ్యాట్‌ఝుళిపించాడు. జాష్ ఇంగ్లీష్ 23 బంతుల్లో ఒకఫోర్, నాలుగు సిక్స్‌లతో 39 పరుగులుచేసాడు.

ఇక ఇతరత్రా మిగిలినప్లేయర్లందరూ కూడా నిరాశపరిచారు. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, భువనేశ్వర్‌కుమార్ రెండు వికెట్లు సాధించారు. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ తొమ్మిది వికెట్ల నష్టానికి 190 పరుగులుచేసి ప్రత్యర్థి పంజాబ్‌కింగ్స్‌కు 191 లక్ష్యం విధించింది. ఫిల్‌సాల్ట్ 16, విరాట్‌కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులుచేసారు. మయాంక్ అగర్వాల్ 18 బంతుల్లో 24 పరుగులుచేస్తే రజత్‌పటీదార్ 16 బంతుల్లో 26 పరుగులుచేసాడు. లియామ్ లివింగ్‌స్టోన్ 15 బంతుల్లో 25 పరుగులు, జితేశ్‌శర్మ 10 బంతుల్లో 24పరుగులు, రొమారియో షెపర్డ్ 9 బంతుల్లో 17 పరుగులుచేసి తలా ఒక చేయి వేసి జట్టు విజయానికి తోడ్పడ్డారు.

ఒకదశలో ఆర్సీబీకి నిరాశతప్పదేమోననిపించింది. కానీ టైటిల్‌ను ఒడిసి పట్టుకుంది. సమిష్టిప్రదర్శనతో తొలి ఐపిఎల్ టైటిల్ ముద్దాడింది. 2009, 2011, 2016ల్లో తుదిపోరుకు అర్హత సాధించినా డక్కన్ ఛార్జర్స్, చెన్నై సూపర్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్లచేతిలో ఓటమి చవిచూసి రన్నరప్‌గా నిలిచింది. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ ఎట్టకేలకు అనుకున్నది సాధించింది. అటు 11 ఏళ్ల తర్వాత ఐపిఎల్‌ఫైనల్‌కు చేరిన పంజాబ్‌కింగ్స్‌కు నిరాశ తప్పలేదు. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనచేసిన ఆజట్టు ఫైనల్‌లో మాత్రం ఓటమిని అంగీకరించింది.

## బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# తెనాలిలో 'గంజాయ్ఝ సుడిగాలి!

>> న్నాయి. గత ఐదారేళ్లుగా గంజాయి దుష్ఫలితాలు మరింత రెట్టింపవడం దరిమిలా.. అప్పటి, ఇప్పటి అధికార,విపక్ష నేతల మధ్య 'గంజాయ్ఝ అంశం.. 'తిలా పాపం తలా పరికెడ్డు చందమై విమర్శలు, ప్రతి విమర్శల దాడికి కీలకమైంది. గంజాయి నేరాల నమోదు అప్పటికీ,ఇప్పటికీ అటూ..ఇటుగా ఒకేలా ఉన్నప్పటికీ, ఐతానగర్ ఉదంతంతో ఇరుపార్టీలు మధ్య నిప్పు,ఉప్పు చిటపటలు స్థాయి దాటి కయ్యానికి సై అంటున్నాయి.

**రాజకీయ రణరంగంలో గంజాయి అస్త్రం**

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని., దళితులు, మైనార్టీలపై పోలీసుల దమన కాండ పెచ్చురిల్లిందని తెనాలి పరామర్శ పర్యటనలో జగన్ మండిపడ్డారు. ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు ఓ పథకం ప్రకారం పోలీసుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను అణిచి వేస్తున్నారని, వైఎస్సార్సీ మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. జగన్ పర్యటనను స్వాగ తిస్తూ తెనాలి పట్టణ నుంచే కాక చుట్టుపక్కల నుంచి వేలాది మంది జనం తరలిరావడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరామర్శ కాస్తా వైఎస్సార్సీ శ్రేణుల కోలాహలంగా మారడంతో.. అదే స్థాయిలో ఎంఆర్ పిఎస్‌కు చెందిన దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ ధర్నాలు.. రాస్తారోకోలు,మానవ హారాలు నిర్వహించాయి. జగన్ కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ జగన్ గో బ్యాక్ వంటి నినాదాలతో హోరెత్తించాయి. శాంతి భద్రతల పరిస్థితి చేయిదాటకుండా,కవ్వింపు చర్యలు జరగకుండా తెనాలి పోలీ సులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. పోలీస్ మార్కు ట్రీట్‌మెంటులో దళిత యువకులే బాధితులు కాగా జగన్ పరామర్శ పర్యటనను దళిత సంఘాల యువకులే వ్యతిరేకించడం ఇక్కడ కొసమెరుపు. జగన్ వ్యతిరేక నిసనలకు దళిత వర్గానికి ప్రాతినిధ్యం వహించే ఎం.ఆర్.పీ.ఎస్.ఆధ్వర్యం వహించగా, దళితసంఘాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావడం మరో విశేషం. జగన్ పరామర్శకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన వీడియోలు సామాజిక మాధ్యామాల్లో విశేషంగా ప్రసారమవుతున్నాయి. బాధితులుగా ప్రచారం జరుగుతన్న యువకులు మానవ మృగాలని,అన్నింటా రాటు తేలిన నేరస్తులని స్వయంగా దళిత సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

గంజాయి వ్యసపరులు, హంతకుల ఆగడాలకు విసిగి వేసారిని స్థానిక పోలీసులు తగు రీతిని బుద్ధిచెప్పితే మాజీ ముఖ్యమంత్రి స్థాయి కల్గిన వై.ఎస్. జగన్ పరామర్శించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ పర్యటనను తాము వ్యతిరేకిస్తున్నట్లు దళిత సంఘాలు ప్రకటించినా... ఈ తంతంగ మంతటిలో దళిత సంఘాల పాత్రల తెరవెనుక అదృశ్య హస్తం లేక పోలేదనే అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుంది.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టే క్రమంలో.. ఈ నెల 4 నుంచి వైఎస్సార్సీ రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వ్యూహాత్మకంగా.. తెనాలి ఐతానగర్ ఉదంతాన్ని పరామర్శ సాకుగా.. తనకు అనుకూలంగా మలుచుకు న్నారనే అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వక్తమవుతోంది. తెనాలి..అమానుష ఉదంతం పరిణామాలు,పర్యవసనాలు,రానున్న రోజుల్లో ఎలా రూపాంతరం చెందనున్నా.. ఐతానగర్ యువకులకు అక్కడి పోలీసుల అమానుష ట్రీట్ మెంట్., న్యాయవ్యవస్థ పరిధిని అతిక్రమించిందనే అభిప్రాయం న్యాయనిపుణలనుంచి వ్యక్తమౌతోంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు 5న ప్రత్యేక సెలవు

**విజయవాడ,జూన్3. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ప్రతినిధులకు ఒకరోజు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 1084ని విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను ఉద్యోగ ప్రతినిధులు వినియోగించుకోవచ్చునని ఎపి జిఇఎ నాయకులు తెలిపారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య

>> టనా స్థలంలో లభించిందని సిఐ ఎస్ ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. వసతిగృహం లోని పక్కగదిలో ఉంటున్న స్నేహితులు తరగతులకు వెళ్లగా ప్రగతి తాను బయటకు కనిపించకుండా దుప్పటి అడ్డుగా ఏర్పాటు చేసుకుని బట్టలు ఆరేసుకునే హుక్కుకు చున్నీని బిగించుకుని ఉరివేసుకుందని పోలీసులు తెలి పారు. సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించామని వారు వస్తున్నారని పోలీసులు తెలిపారు.

## మెగా డిఎస్సీని ఆపలేం..

>> మోషన్లో)దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. 2024 ఫిబ్రవరి 12న జారీ చేసిన డిఎస్సీ-2024 తాము వయసుపరంగా అర్హుల మని, దానిని రద్దుచేసి ఈ ఏడాది ఏప్రిల్ 20న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అర్హులమ య్యామనిపేర్కొంటూ కొందరు హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. డిఎస్సీ-2024కు వయసు టపరంగా అర్హులై...అప్పట్లో ధరఖాస్తు చేసుకున్న వారందరిని ప్రస్తుత డిఎస్సీకి అర్హు లుగా ప్రకటించాలని కోరారు. సిబిఎస్ఇ(పదో తరగతి)లో మొదటి భాషగా ఆంగ్ల,రెండో భాషగా తెలుగును చదివామని, డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ప్రకారం వివిధ పోస్టుల భర్తీకి మొదటి భాషగా తెలుగు చదివి ఉండాలనే కారణంతో తమ ధరఖాస్తులను తిరస్కరించా రంటూ ఎమ్మిగనూరుకు చెందిన వెలికంటి సాంబశివ వ్యాజ్యం వేశారు. మరి కొందరు వ్యాజ్యం దాఖలు చేస్తూ బిఇడి చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న వారిని డీఎస్సీ నుండి మినహాయించడం చట్ట విరుద్ధమన్నారు. మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు కేవలం 45 రోజుల షెడ్యూలు ప్రకటించడం సహేతుకం కాదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
నవమి రా.11.56
ఉత్తరఫల్గుణి రా.3.36
వర్జ్యం ఉ.11.02-2.50
దు.ఉ.11.41-మ.12.33
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వ హిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**మీనం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోప తాపాలకు దూరంగావుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం సిఎం చంద్రబాబును హీరో నాగార్జున మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో నాగార్జున భేటీ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబును సినీ హీరో అక్కినేని నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన నాగార్జున.. ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన చిన్నకుమారుడు అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబుకు అందజేసిన నాగార్జున.. తన కుమారుడి పెళ్లి రావాలంటూ ఆహ్వానించారు. గతేడాది అక్కినేని నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య, శోభితా వివాహ బంధంలోకి అడుగుపెట్టగా.. ఇప్పుడు ఆయన చిన్న కుమారుడు అఖిల్ కూడా పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రముఖ బిజినెస్ మెన్ జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో గతేడాది నవంబర్ 26వ తేదీన అక్కినేని అఖిల్ నిశ్చితార్థం జరిగింది. ఈ నెల 6వ తేదీన అక్కినేని అఖిల్, జైనబ్‌లకు వివాహం జరగనుంది. జైనబ్ హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి.. కొన్ని ఏళ్లుగా అఖిల్‌తో ప్రేమలో ఉన్నారు.. ఇప్పటికే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులను కలిసిన అక్కినేని నాగార్జున వారందరినీ ఆహ్వానించిన విషయం విదితమే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో అఖిల్ జైనబ్ వివాహం జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఆ తర్వాత రాజస్థాన్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ప్లాన్ చేశారని సమాచారం.

# మసులా ఉత్సవాలు

>> ప్రమాదం సంభవించకుండా మెరైన్, పోలీసు, మత్స్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన సురక్షితమైన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలతో ఈ ప్రాంతంలో (జిడిపి) స్థూల ఆదాయ ఉత్పత్తి పెంచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మసుల ఉత్సవాలను ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సాయంత్రం అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 1000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నియమిస్తున్నామన్నారు. మొత్తం 4 చోట్ల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల అవగాహన కోసం వాహనాల రూట్ మ్యాప్ ముందుగా పత్రికలకు విడుదల చేస్తామన్నారు. అమరావతి ముఖద్వారం ఐకానిక్ నిర్మాణం, 100 అడుగుల జాతీయ పతాకము ఏర్పాటు బీచ్ ఉత్సవాలతో ప్రతి వారాంతపు సెలవు రోజుల్లో రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుందన్నారు. ఈ బీచ్ ఉత్సవాలు అందరి మదిలో జీవితాంతం గుర్తుండిపోయే విధంగా అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు.

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

>> రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి సూచించారు. పిపిపి విధానంలో వీటిని అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఎపి లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సిఎంకు తెలియజేశారు. సమీక్షలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

# భారీగా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు

>> టికే దాదాపు 36 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు పలువురు రైతులు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి కావలసిన 10 వేల ఎకరాలకుగాను రైతుల నుండి దాదాపు 40 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టంలోని నియమ నిబంధనల మేరకు 217 చ.కి.మి. కే అనుమతి ఉందని, ఈ పరిధిని మరింత పెంచేందుకు నేడు జరిగిన అథారిటీ సమావేశంలో ఆమోదం పొందడం జరిగరిదని ఆయన తెలిపారు. అదే విధంగా ఎడ్యుకేషన్ మరియు హెల్త్ ఇన్స్టిట్యూట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు పై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందని, రెండో దశ ల్యాండ్ పూలింగ్ ను కూడా పూర్తిచేసి అభివృద్ధి పర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# కాకాణిపై తీర్పు 5వ తేదీకి వాయిదా

**నెల్లూరు క్రైమ్, జూన్ 3, ప్రభాతవార్త :** క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణినికస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చున్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తివిన్నారని, పోలీస్ కస్టడీకిఇస్తారన్న నమ్మకంఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.

# లక్ష మంది టెక్ అప్రెంటీస్‌ల శిక్షణా కార్యక్రమం

## నాస్కామ్ ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదన

**విజయవాడ,జూన్3.ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్‌ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకుశిక్షణా కార్యక్రమం నిర్వహించటంద్వారా ఐటీ కంపెనీ లకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్ విశాఖ, తిరుపతిలో జిల్లాస్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యారంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతంచేసేలా గ్రామీణ టెక్‌సొల్యూషన్స్‌కు అవకాశంఉందని నాస్కామ్ వివరించింది.

# విశాఖలో వేడుకలకు నోడల్ అధికారుల నియామకం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్నా భారీ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వర్తల్ రికార్డులో చోటు దక్కించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు గిన్నిస్ సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసేందుకు ఎపిఐఐసీ ఎండి అభిషిక్త్ కిశోర్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజలను నోడల్ అధికారులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. సూరత్‌లో 2023లో 1.53 లక్షల మందితో గిన్నిస్ రికార్డు సాధించిన యోగా కార్యక్రమాన్ని అధిగమించేలా విశాఖలోఏర్పాట్లు చేస్తున్నట్లు సీఎస్ పేర్కొన్నారు.




# అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా ధ్వంసం

**విజయవాడ క్రైం,జూన్ 3,ప్రభాతవార్త** బెజాడలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా జెసిబిలతో ధ్వంసం కావడం నగరంలో సంచలనం సృష్టించింది. సేకరించిన వివరాల ప్రకారం అన్నపూర్ణ థియేటర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు జెసిబిలతో దాడి చేశారు. గేటు పగులగొట్టి లోపలకు జెసిబిలతో వచ్చి పలు నిర్మాణాలను ధ్వంసం చేసినట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై సంబంధిత యజమాని పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. దీనిపై వివరణ కోరగా తమకేమీ ఇంత వరకు ఫిర్యాదు దీనిపై రాలేదని, దాయాదుల మధ్య ఘర్షణ వాతావరణం నేపథ్యంలో ఇది జరిగినట్లు సమాచారం ఉందని సంబంధిత సిఐ తెలిపారు.

# తెల్లకార్డులతో పనిలేని ఎన్టీఆర్ వైద్యసేవకార్డులు!

## పరిశీలిస్తున్నామన్న డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ఫిర్యాదుల కమిటి చైర్మన్ రఘురామకృష్ణరాజు

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులను జారీచేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను పూర్తిస్తాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీ ్పకర్ కె.రఘు రామకృష్ణ రాజు తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలోని తమ చాంబర్‌లో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విశాఖపట ్నం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు మినహా తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.25లక్షల వరకు ఆరోగ్యభీమాని ప్రభుత్వ కల్పిస్తున్న నేపధ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులు పొందేందుకు ప్రజలకు పెద్దఎత్తున మక్కువ చూపుతున్నారన్నారు. ఇందుకై వారికి తెల్లరేషన్ కార్డు అవసరం లేకపోయాని పొందుతున్నారన్నారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని తెల్లరేషన్ కార్డు ్రపాతిపదికగా తీసుకోవడం వల్ల తెల్లరేషన్ కార్డు అవసరం లేని వారు కూడా ఈ కార్డును తీసుకోవడం వల్ల రేషన్ బియ్యం దుర్వినియోగం అవ ్వడమే కాకుండా భారీ ఎత్తున రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు దారితీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఒప్పుకుంటూ హెల్త్‌కార్డు జారీ విషయంలో తెల్లరేషన్ కార్డులు డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయాన్ని వారు కూడా వ్యక్తం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70కోట్ల ఫా ్యమీలీలు ఉన్నాయని, వాటిలో దాదాపు 1.48కోట్ల కుటుంబాలకు తెల ్లరేషన్ కార్డులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎటువంటి సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీకై దాదాపు రూ.5,100కోట్లను వెచ్చిస్తుందని, దీనిలో దాదాపు రూ.2వేల కోట్లు ఆదా చేసే అవకాశం ఉంటుందన్నారు. ఆ డబ్బులను విద్య, వైద్యంపై ఖర్చుపెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఒక్క ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులకే కాకుడా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాల మంజూరి విషయంలో రేషన్ కార్డులను డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటా




# నేటి నుంచి అనంతపురం బెంగళూరు రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే,జూన్ 3,ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ అనంతపురం-బెంగళూరుల మధ్య నేటి నుంచి మరో మెమో పాసింజర్ రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. ప్రస్తుతం బెంగళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)-బెంగళూరు మధ్య తిరిగే మెమో పాసింజర్ రైలు సర్వీసులను అనంతపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో ఈ రైలు సర్వీసులను బుధవారం మధ్యాహ్నం అనంతపురం రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఈ రైలు సర్వీసులను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్నారు. ఈ నెల 4న బుధవారం అనంతపురం నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 66560మెమో పాసింజర్ అనంతపురం నుంచి మధ్యాహ్నం 2.10గంటలకు బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు 3.28/30గంటలకు, బెంగళూరుకు రాత్రి 7.50గంటలకు చేరుకుంటుంది. బెంగళూరు నుండి అనంతపురం వెళ్లే నెంబర్ 66559 మెమో పాసింజర్ ఈ నెల 5నుంచి ప్రారంభమవుతుంది. ఈ రైలు సర్వీసులు ప్రతిరోజు 8.35గంటలకు బెంగళూరులో బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి) 11.41/42గంటలకు, అనంతపురంకు మధ్యాహ్నం 1.55గంటలకు చేరుకుంటుంది.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు 4 వేలుపైగా పదోన్నతులు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ వివిధ స్థాయిల్లో 4755 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించింది. బదిలీల కోసం 42248 మంది ఎస్జీటీలు దరఖాస్తు చేసుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 9607 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మిగులుగా తేలిన స్కూల్ అసిస్టెంట్లలో 4693 మందిని ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా సర్దుబాటు చేయనున్నారు. ఈ ప్రధానోపాధ్యాయ పోస్టులకు 10500 మంది ఎస్ఏలు దరఖాస్తు చేసుకున్నారు. మిగులుగా తేలిన వారిని సర్దుబాటు చేస్తారు. ఇంకా హెచ్ఎం పోస్టులు మిగిలితే మగా డీఎస్సీలో వచ్చే ఎస్ఏలను నియమిస్తారు. ఆయా జిల్లాల్లో ఏయే సబ్జెక్టుల్లో ఎంతమంది మిగులు టీచర్లు ఉన్నారో ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ లెక్క తేల్చింది. దీని ప్రకారం ఆయా సబ్జెక్టుల వారకే ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా అవకాశం ఇస్తారు. సబ్జెక్టు టీచర్లు ఇచ్ఛికం ఇవ్వకపోతే ఆ జిల్లాల్లో జూనియర్‌ను ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా నియిమంచాలని మొదట భావించిన క్షేత్రస్థాయిలో ఇబ్బందుల దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయాన్ని విరమించుకుంది. ఇప్పటికే 10వేలకుపైగా ఎస్ఏలు ఐచ్ఛికాలు ఇచ్చినందున 4693 పోస్టులకు సరిపోతారని భావిస్తున్నారు. ఒకవేళ పోస్టులు మిగిలితే మెగా డీఎస్సీ వారితో భర్తీ చేస్తారు. ఎస్ఏల బదిలీలకు 43033 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తప్పనిసరిగా బదిలీ కావాల్సిన వారు 23113 మంది ఉన్నారు. మిగతా వారు అభ్యర్థన బదిలీల కింద దరఖాస్తు చేసుకున్నారు. మిగులుగా తేలిన 4693 స్కూల్ అసిస్టెంట్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా సర్దుబాటు చేసింది. బదిలీల్లో ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీలు పూర్తయ్యాయి. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు తుది జాబితా సిద్ధమైంది. పాఠశాలల ఎంపికకు రెండు రోజులపాటు ఐచ్ఛికాలు ఇచ్చి, బదిలీలు పూర్తి చేయనున్నారు.

గత పభుత్వంలో తీసుకొచ్చిన విధ్వంసక జీఓ-117 రద్దు చేసిన కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి బదిలీల ప్రక్రియ జరుగుతోంది. పదోన్నతులు, బదిలీలను ఈ నెల 10 నాటికి పూర్తి చేయనున్నారు. ఈ ఉపాధ్యాయులు పాఠశాలలు పునఃప్రారంభమయ్యే 12వ తేదీ నాటికి కొత్త బడుల్లో చేరిపోయేలా ప్రణాళిక రూపొందించారు.

# వ్యాపారవేత్తలుగా కుల వృత్తిదారులు : మంత్రి సవిత

## ఆదరణ 3 కింద అధునాతన పరికరాల అందజేత .. కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక భరోసా


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత..

విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి: కుల వృత్తుదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా మూడో విడత ఆదరణ పథకం కింద అధునాతన పరికరాలు అందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో వివిధ జిల్లాలకు ఈడీలతో మంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ గురించి జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణతో కుట్టు మిషన్లు అందజేస్తోందన్నారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న మహిళలను పథకంపై సంతృప్తి వ్యక్తం చేస్తుండడంపై మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. కుట్టు శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించాలని ఈడీలకు మంత్రి సవిత ఆదేశించారు. లబ్ధిదారుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, పకడ్బందీగా ఎఫ్.ఆర్.సి చేయించాలని స్పష్టం చేశారు. మహిళలకు అత్యుత్తమ శిక్షణ అందివ్వడంతో పాటు వారు తయారు చేసే వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. అధునాతన ఆదరణ పరికరాలుమూడో విడత ఆదరణ పథకం కింద కుల వృత్తుదారులకు సంప్రదాయ పరికరాలకు బదులు అధునాతన పరికరాలు అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సవిత తెలిపారు. కుల వృత్తుదారులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ఆదరణ3 అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాంతాల వారీగా లబ్ధిదారులు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. ఆ వివరాలను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. కుల వృత్తుదారులకు సద్వినియోగమయ్యేలా ఆదరణ3 అమలు చేయబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఉమ్మడి జిల్లాలకు ఈడీలు, బీసీ కార్పొరేషన్ అధికారులు హాజరయ్యారు.

# రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి విమాన సర్వీస్ ఎంతో కీలకం :మంత్రి టి.జి.భరత్


విమాన సర్వీసుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి టిజి భరత్

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎంతో కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపిఐఐసీ కార్యాలయంలో మంత్రి టిజి భరత్ విజయవాడ-కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేశారు. జూలై 2వ తేది నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటివలె కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది. వారంలో మూడు రోజులపాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు. విజయవాడలో మధ్యాహ్నం 03.45కు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50గంటలకు చేరుకుంటుందని, 05.10కు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15గంటలకు చేరకుంటుందని తెలిపారు. విమాన టిక్కెట్ ధర రూ.2533/- నుండి మొదలవుతాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. లేపాక్షి నుంచి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించి పరిశ్రమలు వస్తాయన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2.0పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండడం వల్ల పారిశ్రామికవేత్తలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి టి.జి.భరత్ తెలిపారు. హైకోర్టు బెంచ్‌ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటగా ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి టిజి భరత్ చెప్పారు. కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్‌కృష్ణ, కర్నూలు సేల్స్ మేనేజర్ రవిబాబు, విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని, సుజన్ లు పాల్గొన్నారు.



# మాజీ సిఎం జగన్‌వి శవరాజకీయాలు

## - విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

**విజయవాడ, జూన్ 3, ప్రభాత వార్త ప్రతినిధి:** మనుషుల్ని వాళ్ల జీవితాల్ని, శవాలను తొక్కుకుంటూ రాజకీయాలు చేసే జగన్మోహన్ రెడ్డిపై రాయిదాడి తార్కాణమని విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డిపై రాయి దాడి కేసులో విచారణ ఎదుర్కొంటున్న బాధితులను రిటైర్డ్ డీజీ వెంకటేశ్వరరావు పరామర్శించారు. లేనిపోని దాన్ని తీసుకుని మభ్య పెట్టే పని జగన్ చేశారని దుయ్యబట్టారు. ఒక వడ్డెర కులస్తుడు జీవితాన్ని అతని కుటుంబాన్ని నాశనం చేశారని ఆక్షేపించారు. గజమాల వేసినప్పుడు తగిలిన దెబ్బను ఎప్పటికప్పుడు రాయి దాడిగా చిత్రీకరించి రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకొన్నారని ఆరోపించారు. బలి చేశారని ఇంక 45 రోజులు జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారాక కూడా తప్పుడు కేసును కొట్టివేయకుండా నేటికి తిప్పుతున్నారని దుయ్యబట్టారు. ఈరోజు వరకు ఆ కేసులో ఎటువంటి పురోగతి లేదని వాళ్లపై ఏ రకమైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారో వింటుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.

2 లక్షలు డబ్బులు ఇస్తామని మభ్య పెట్టారు కాని వారు నేటికి అన్నం తినలేని పరిస్థితిలో ఉన్నారని ఏబీవీ ఆక్షేపించారు. ఇంత దుర్మార్గం చేసిన పోలీసులపై ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు. సమాజానికి ఏ రకమైన సందేశం ఇస్తున్నారని నిలదీశారు. బాధితులు చేసిన తప్పు ఏంటి ఏ మాత్రం సంబంధం, సాక్ష్యం లేని కేసులో ఎందుకు వాళ్ల బాధపడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నకిలీ ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు: శాప్ చైర్మన్‌రవినాయుడు

విజయవాడ, జూన్3, ప్రభాతవార్తప్రతినిధి: మెగా డీఎస్సీలో క్రీడా కోటా కింద భర్తీ చేయనున్న 421 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి నకిలీ ధృవపత్రాలు జత చేసే అభ్యర్థులు, వాటిని జారీ చేసే క్రీడా సంఘాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ(శాప్)చైర్మన్ రవినాయుడు హెచ్చరించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన స్క్రీనింగ్ కమిటీని ఆదేశించారు. ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తు చేసిన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనకు సంబంధించిన ఏర్పాట్లను రవినాయుడు సోమవారం సమీక్షించారు. ఉద్యోగానికి అర్హత కల్గిన ఏ ఒక్క క్రీడాకారుడూ నష్టపోకుండా నిష్పక్షపాతంగా అవినీతికి తావులేకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. మెగా డీఎస్సీని అడ్డు పెట్టుకుని, ఇప్పటికే కొన్ని క్రీడా సంఘాలు, సమాఖ్యలు నకిలీ ధృవపత్రాలు ఎరవేసి సొమ్ము చేసుకుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వాటిని ఉపేక్షించేదది లేదు. డీఎస్పీ స్థాయి అధికారితో క్రీడాకారుల ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించేలా ఏర్పాటు చేస్తున్నాం. ఫోర్జరీ సంతకాలు, నకిలీ ధృవపత్రాలను జారీ చేసే క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులను జీవిత కాలం నిషేధిస్తాం. భవిష్యత్తులో నకిలీ ధృవపత్రాల సమర్పణకు తావు లేకుండా డిజిలాకర్ విధానం అమలు చేస్తాం అని చైర్మన్ రవినాయుడు చెప్పారు.

# తిరుమల సమాచారం

## స్మార్ట్‌స్టిక్స్ శబ్దాలతో చిరుతల పరార్! అలిపిరి టిటిడి ప్రయోగాత్మకం



**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతలు సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తుల రక్షణకు టిటిడి అధికారులు సాంకేతిక చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రక్షణకు స్మార్ట్‌స్టిక్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి శబ్ధం చేయడం, కాంతులతో విరజిమ్మడం చేస్తుంది. ఈ కాంతి, శబ్ధానికి చిరుతులు, ఏనుగులు దూరంగా పరుగులుతీస్తాయి. అత్యవసరానికి విద్యుత్ షాక్ వ్యవస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం కాలినడక దారిలో 20 స్టిక్స్ ఉండగా మరో 30వరకు రానున్నాయి. కాలినడక మార్గంలో ఏడోమైలు వద్ద చిరుతల సంచారం. శ్రీవారిమెట్టుమార్గంలో చిరుత ఉండటంతో భక్తుల రక్షణ అత్యవసరంగా చర్యలు తీసుకుంటున్నారు. గాలిగోపురం నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిసరాల్లో మరింత భద్రత కల్పిస్తున్నారు.

## ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు - రూ.54లక్షలు విరాళం


విరాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందజేశారు. దాతను అదనపు ఇఒ అభినందించారు.

**తిరుమల,జూన్ 3ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ టిటిడి విద్య వైద్యరంగాలకు కూడా ఇతోధికంగా ఆర్థికసాయం అందించడం, పలువురు పేదరోగులకు ప్రాణదానం చేయడం జరుగుతోంది. ఈ నేపధ్యంలో టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు కర్నాటక మంగళూరుకు చెందిన విద్యారవిచంద్రన్ దాత 54లక్షలు రూపాయలు డిడిని విరాళమిచ్చారు. ఈ

## తాతయ్యగుంటగంగమ్మకు రూ.6.50లక్షల వెండితొడుగులు



**తిరుపతి,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు దాత అమ్మవారి పాదాలకు వెండితొడుగులు విరాళమిచ్చారు. ఆలయంలో బలిపీఠం వద్ద ఉన్న అమ్మవారి పాదాలకు భక్తులు అప్పిరెడ్డి మునిశేఖర్‌రెడ్డి, పద్మావతి సుమారు 6.50లక్షలు రూపాయలు విలువైన వెండి పాదాలను తయారుచేయించారు. ఈ పాదాలను మంగళవారం ఉదయం గంగమ్మ మూడవవారం జాతరలో భాగంగా ఆలయంలో ఇఒ జయకుమార్‌కు అందజేశారు. భక్తులచేత స్వయంగా వెండి పాదాలు అలంకరింపజేశారు.

## శ్రీవారిమెట్టు నడకదారి టోకెన్లు అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోనే

### - భక్తులు తాత్కాలికంగా అందుకునేలా ఏర్పాట్లు



**తిరుమల,జూన్ 3ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడకన రావడం జరుగుతోంది. రోజువారీగా 15వేలమంది నుండి 25వేలమంది వరకు భక్తులు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో వస్తున్నారు. ఇలా వస్తున్నవారికి శ్రీవారిమెట్టుమార్గంలో దళారులు, ఆటోడ్రైవర్లు భక్తులను నిలువుదోపిడీచేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీవారిమెట్టుమార్గంలో జారీచేస్తున్న దర్శన టోకెన్లను తాత్కాలికంగా అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోని కౌంటర్లలోనే జారీచేసేలా ఏర్పాట్లుచేశారు. ఈ టోకెన్ల జారీపై శ్రీవారిమెట్టు, శ్రీనివాసమంగాపురం, అలిపిరి, తిరుపతి శ్రీనివాసం, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో విస్తృతంగా భక్తులకు ప్రసారం చేస్తున్నారు. ఆ కౌంటర్లను తాత్కాలికంగా శుక్రవారం నుండి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌కు మార్పుచేస్తున్నారు. ఇందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వతేదీ నుండి టోకెన్లుతీసుకునే దివ్యదర్శనం భక్తులు తదుపరి శ్రీవారిమెట్టునుండి తిరుమలకు చేరుకునేలా శనివారం స్వామివారిని దర్శించుకునేలా సౌకర్యాలు, ఏర్పాట్లుచేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. తాత్కాలికంగా అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోఅదనంగానాలుగు కౌంటర్లు దివ్యదర్శనం కోసం ఏర్పాటయ్యాయి. శ్రీవారిమెట్టు 1200మెట్ల వద్ద టోకెన్లు స్కానింగ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. టోకెన్లు జారీలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# లిక్కర్ స్కాం కేసులో నిందితుల రిమాండ్‌ను పొడిగించిన విజయవాడ కోర్టు

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల రిమాండ్‌ను విజయవాడ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఏడుగురు నిందితుల రిమాండ్ మంగళవారం ముగిసింది. దీంతో రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, చాణక్య, దిలీప్, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో ఏడుగురు నిందితులకు ఈనెల 17 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ కేసు నిందితుల రిమాండ్ పొడిగింపు సమయంలో సీబీఐ కోర్టు న్యాయాధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. రిమాండ్ పొడిగింపునకు ఇంతమంది అవసరమా అంటూ డిఫెన్స్ న్యాయవాదులను న్యాయమూర్తి ప్రశ్నించారు. కోర్టుకు వచ్చిన నిందితుల కోసం వారి కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు తరలివచ్చారు. నిందితులను కోర్టులో హాజరుపరచగానే వీరంతా కూడా లోపలకు ప్రవేశించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి ఘాటుగా స్పందించారు. సాఫీగా రిమాండ్ పొడిగింపు జరిగే దాని కోసం ఇంత హడావిడి అవసరమా అంటూ ప్రశ్నించారు. ఇదే జరిగితే ఇప్పటి వరకు తెరిచి ఉన్న తలుపులు మూసుకుపోతాయంటూ సీబీఐ కోర్టు న్యాయాధికారి వ్యాఖ్యానించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే అరెస్ట్ చేసిన ఏడుగురు నిందితులను కూడా పలు దఫాలుగా కస్టడీలోకి తీసుకుని విచారించింది సిట్. ఈ కేసులో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొదట వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు సిట్ అధికారులు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి అత్యంత సన్నిహింతంగా వెలిగిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ ఆఫీసర్స్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురితో పాటు మరోసారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశారు. ఇందుకు కోర్టుకు కూడా అనుమతించింది. నలుగురు నిందితులను రెండు రోజుల పాటు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని పలు దఫాలుగా విచారించారు. ఈ నలుగురు చుట్టూనే మద్యం వ్యవహారం మొత్తం నడిచినట్లు ఇప్పటికే సిట్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఎలా విచారణ చేసినా, ఏ వైపు నుంచి మొదలు పెట్టినా కూడా మద్యం కుంభకోణంలో ప్రధానంగా వీరి పాత్ర ఉన్నట్లు చెబుతున్నారు. వీరి వెనక ఉన్న అసలు బాస్ ఎవరున్నారనే దానిపై నిర్ధారణకు వచ్చిన సిట్... అతనికి సంబంధించిన వివరాలను సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

వార్త

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.

-జోసఫ్ బిల్లింగ్స్

# చేటు తెచ్చిన పొల్లు మాట!

కాలుజారితే తీసుకోవచ్చు. నోరుజారితే తీసుకోవడం చాలా కష్టం. అది ఇతరుల మనోభావాలను ఏ మేరకు గాయపరుస్తుంది. పర్యవసానాలేమిటి అన్న విషయాలను ఆలోచించకుండా ఏదేదో మాట్లాడేస్తే ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందో నిన్నమొన్నటి కమల్‌హాసన్ వ్యాఖ్యలే చెబుతున్నాయి. కన్నడిగుల మనోభావాలను తక్కువగా అంచనా వేసారని కర్ణాటక హైకోర్టు మండిపడింది కూడా. అందరూ అనుకున్నట్లుగానే హైకోర్టు ధర్మాసనం కూడా 'సినిమా విడుదల సాఫీగా సాగాలంటే కన్నడిగులకు క్షమాపణ చెబితే సరిపోతుంది కదా! అని ఒక్క ముక్కతో తేల్చేశారు. 75యేళ్ల క్రితం ఇలాంటి చర్చ చేయడానికి కమల్ చరిత్రకారులు కానీ భాషావేత్త కూడా కాదని నేరుగానే చెప్పింది. అంతస్పష్టంగా క్షమాపణ మించింది లేదని చెప్పినా కమల్ అందుకు ససేమిరా అంటున్నారు. శ్రీ రాజగోపాలచారి అంతటివారే ఇలాంటి సందర్భమే వస్తే ఇతరుల మనోభావాల గురించి అర్థం చేసుకుని క్షమాపణ చెప్పారని కమలహాసన్‌కు హితవు చెప్పారు. పార్లమెంట్‌లో తమిళవాణి వినిపించేందుకు సిద్ధమవుతున్న హీరో కమల్‌హాసన్‌కు పొరుగు భాషాభిమానులతో పెద్ద చిక్కొచ్చిపడింది. ద్రవిడ భాషలన్నీ ప్రాచీన భాషలన్న విషయం అందరికీ తెలిసింది. భాష, పుట్టుక, లిపి, దాని పరిమాణ క్రమం గురించి పెద్దపెద్ద పరిశోధనల ఉద్గ్రంథాలే అందుబాటులో ఉన్నా, శాసనాల పరిభాషలో వాటి పుట్టుపుర్వోత్తరాలు లిఖించినా, కూడా ఎప్పుడూ కొత్త కొత్త విషయాలు జోడవుతూనే ఉంటాయి. కానీ చరిత్ర గతులను మార్చలేరు. ప్రాచీన భాషల విషయమై తమది గొప్పంటే తమదని చెప్పుకునే క్రమంలో దొర్లుతున్న అతి సామాన్య విషయాలు ఒక్కొక్కప్పుడు అపార్థాలకు దారి తీస్తాయి. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత తమిళనటుడు కమల్‌హాసన్ 'తమిళం నుంచి కన్నడం పుట్టిందనే ధోరణిలో ప్రసంగించారు. కానీ అవే వివాదాస్పదమయ్యాయి. ఆయన నటించిన 'దగ్‌లైఫ్' చిత్రాన్ని నిషేధించాలని కర్ణాటక ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ (కెఎఫ్‌సిసి) సంచలన నిర్ణయం తీసుకొంది. అదే అమలైతే కర్ణాటకలో ఆ సినిమా విడుదల ఆగిపోతుంది. సాధారణంగా అగ్రనటులు తమ సినిమాలు విడుదలైన సందర్భంలో అటు ముందు కాని, తర్వాత కానీ ఎలాంటి వివాదాలకుపోరు. ఆచితూచి మాట్లాడతారు. ఇటీవల కమల్‌హాసన్ తమిళనాడు నుంచి రాజ్యసభకు వెళ్లేక్రమంలో డిఎంకెతో కలిసి నడిచేందుకు అంగీకారం కుదిరింది. ఆ నేపథ్యంలో తాను పార్లమెంట్‌లో తమిళవాణిని వినిపించనున్నట్లు చెప్పారు. అయితే కమలహాసన్ యధాలాపంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతవారం చెన్నైలో జరిగిన 'ధగ్‌లైఫ్' ఆడియో ఫంక్షన్‌లో కమల్ చేసిన సదరు వ్యాఖ్యానాలపై కన్నడ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. కాగా తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, తప్పుంటే తానే క్షమాపణ చెప్పేవాడినని మాత్రమే వివరిస్తూ క్షమాపణకు నిరాకరించారు. కమల్ తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఆయన నటించిన తాజా చిత్రానికి విడుదల మోక్షం కనిపించేటట్లు లేదు. కమల్ క్షమాపణ కోరుతున్న కర్ణాటక రక్షణవేదిక, ఇతర కన్నడసంస్థలు గట్టి పట్టుతోఉన్నాయి. తమ మనోభావాలు దెబ్బతిన్న సందర్భాలలో ఏ ప్రాంత ప్రజలైనా ఇలాగే స్పందిస్తారని గత చరిత్రలు చెబుతూనే ఉన్నాయి. కమల్ ఏ సమాచారంతో అలా మాట్లాడినా ప్రస్తుత అంశంలో సమయం,సందర్భం లేకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యల పట్ల కన్నడీగులు తీవ్రంగా స్పందించారు. నిజానికి కమల్‌హాసన్‌కు దేశమంతటా సినీ అభిమానులున్నారు. ఆయన సినిమాలు యువత ఒకటికి రెండుసార్లు వీక్షించిన సందర్భాలున్నాయి. జనంలో ఆయనకు అంత ఆదరణఉంది. కానీ తాజా వ్యాఖ్యలు వికటించాయి. తప్పితే ' తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధిస్తే ఉపసంహరించుకుంటున్నా'ను అనే చిన్నపాటి క్షమాపణ చెప్పేందుకు కూడా ఆయన ముందుకు రాలేదు. దాంతో విషయంపై గలాభా చిలికిచిలికి గాలివానలా మారింది. అదెంతవరకు వెళ్లిందంటే కమల్‌హాసన్ చెల్లని నాణెం వంటి వాడని కర్ణాటకకు చెందిన కేంద్ర మంత్రి, శోభా కరంద్లాజె విమర్శించేస్థాయికి తన సినిమాను ప్రోత్సహించుకోవడం కోసం కన్నడ భాషను అవమానించడం సరికాదన్నారు. ప్రస్తుతకాలంలో ఇలాంటివి సాధారణమైపోయాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్ మంత్రిఒకరు ప్రధాని నరేంద్ర మోడీని కీర్తించే ఉత్సాహంలో సైన్యం వీరోచిత పోరాటాన్ని వివరిస్తున్న అధికారుల మీద నోరు పారేసుకుకుని సుప్రీంకోర్టు చేత చీవాట్లు తిన్న విషయమూ మనకు తెలుసు. ఆయన పక్కనే ఉన్న కన్నడ హీరో శివరాజ్‌కుమార్ కూడా ఇప్పుడు ఇరకాటంలో పడ్డారు. అంతా మన వాళ్లే కనుక కమల్‌హాసన్ పెద్ద మనసుతో వారి మనోభావాల గురించి ఆలోచించడం సర్వశ్రేయోదాయకం. కమల్‌హాసన్ తన సొంత చిత్ర 'థగ్‌లైఫ్' విడుదల కోరుతూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఎంతో సున్నితమైన విషయాన్ని గోటితో పోయే దానికి గొడ్డలితో పరిష్కరించుకోవాలని చూడడం దుస్సాహసమే. కమల్‌హాసన్‌కు కన్నడిగుల్లో చాలా మంది అభిమానులున్నందున ఈ అంశానికి తెరదించుకోవడమన్నది 'నాయగన్' చేతుల్లోనే ఉంది. ఆ దిశగా కృషి చేయడమే మేలు. కోర్టు స్పష్టంగా జరిగినదానికి కేవలం క్షమాపణ మాత్రమే పరిష్కారమని దానివల్ల ఆ చిత్రానికి కోట్లాది రూపాయల ఆదాయంకూడా వస్తుంది కదా! అని అనునయంగా చెప్పినా కమల్‌హాసన్ మరో ప్రయత్నానికి దిగారు. నేల విడిచి సాము చేయడమంటే ఇదే.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.



చార్లెస్ బర్టన్

## ప్రజావాక్కు



### నైతిక విద్యను బోధించాలి

ఈరోజుల్లో విద్యార్థులు విజ్ఞానంలో, సాంకేతికతలో అభివృద్ధి చెందుతున్నా, నైతికవిలువల విషయంలో వెనుకబడిపోతున్నారు. ఇది మన సమాజానికి ప్రమాదకరమైన పరిణామం. విద్యకేవలం ఉత్తీర్ణతలకు పరిమితం కాకుండా, మంచివ్యక్తిత్వాన్ని రూపుదిద్దే దిశగాసాగాలి. అందుకే నైతికవిద్యను ప్రతిపాఠశాలలో తప్పనిసరిగా బోధించాలి. ఈసందర్భంలో మన తెలుగు సాహిత్యంలో అమూల్యమైన సుమతీ శతకంగురించి చెప్పుకోవాలి. బద్దెన కవి రచించిన ఈ శతకం చిన్న పద్యాలలో గొప్ప జీవన సత్యాలను బోధిస్తుంది. "తన కోపమే తన శత్రువు' "అప్పిచ్చువాడు వైద్యుడు' వంటి పద్యాలు చిన్న పిల్లలకే కాదు, పెద్దలకు కూడా మార్గదర్శకాలు. ఈశతకం సహజమైనభాషలో నైతికతను బోధిస్తూ మంచి జీవన పాఠాలను అందిస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సొమ్మొకరిది సోకొకరిది

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలపైదాడి చేసి వాటిని ధ్వంసం చేయటమేకాక అక్కడ తలదాచుకుంటున్న ఉగ్రవాదులను హతమార్చారు. త్రివిధ దళాలు. ఆ తరువాత జరిగిన యుద్ధంలో తమ విశ్వరూపాన్ని చూపించి పాకిస్థాన్ సైనికులకు చెమటలు పట్టించారు. ఇక చేసేదేమీలేక పాకిస్థాన్ కాల్పుల విరమణకు సిద్ధపడింది. ఈసందర్భంగా మనదేశ సైనికుల శక్తి సామర్థ్యాలను, ధైర్య సాహసాలను ప్రతిఒక్క భారతీయుడు ప్రశంసించాలి. వారికి సెల్యూట్ చేయాలి. అయితే గతంలో ఇలాంటిసందర్భాలను ప్రభుత్వాధినేతలు తమ రాజకీయ లబ్ధికోసం ఉపయోగించుకున్నారు. సైనికులు సాధించిన విజయాన్ని తమ విజయంగా చెప్పుకున్నారు.

- మిథునం, హైదరాబాద్

### మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. నవతరాన్ని కాపాడాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- ఎం.రాజేష్, నల్గొండజిల్లా

### ప్రధానులపై విమర్శలెందుకు?

కాంగ్రెస్ పార్టీ మంచి కార్యక్రమాలతో సంక్షేమ పథకాలతోప్రజలకు దగ్గర అవుతుంది. ఆ పార్టీ నాయకులు ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా బలపడి తన పూర్వ వైభవాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నారు. దీంతో దడుసుకున్న బిజెపి తన అంబుల పొదిలో ఉన్న ఇ.డి అనే అస్త్రాన్ని ప్రయోగించి ఆపార్టీని నేలకూల్చాలని చూస్తోంది. మళ్లీ లేవకుండా చేయాలనే ఉద్దేశ్యంతో కుట్రలు, కుతంత్రాలు పన్నుతోంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి ఆ తరువాత శత్రుదేశాలతో పోరాడి విజయం సాధించి దశాబ్దాల పాట దేశానికి సేవ చేసి చివరికి దేశ సేవ చేస్తూనే తమ ప్రాణాలను విడిచిన దివంగత ప్రధానులను విమర్శల పాలు చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వికలాంగుల నైపుణ్యాలు మెరుగుపరచాలి

వైకల్యం అనేది శరీరాలకి కానీ మనసుకు, నైపుణ్యాలకు, చైతన్యానికి అడ్డు కాదని వికలాంగులు వివిధ రంగాలలో నిరూపిస్తున్నారు. వికలాంగులలో ఉన్నతవిద్యావంతులు, రచయితలు, గాయకులు, ఆర్టిస్ట్, క్రీడలు, నటన, చిత్రకారులు, వివిధ సంస్కృతికరంగాలలో అద్భుతమైన ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయా రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఉన్న పేరు ప్రతిష్టలు పొందిన వారి చేత వికలాంగులకు ఉన్న వివిధ రకాల ఆసక్తి అభిరుచి కలిగిన రంగాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. నైపుణ్య మెలకువలు నేర్పించాలి. వారి వెన్ను తట్టి ప్రోత్సహించాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అనేక రంగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తారు.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వన్యప్రాణులకు కవ్వాల్ స్వర్గధామమేనా?

**అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావాసాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అట వీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పొచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమౌతుంది.**



డాక్టర్ నీలం సంపత్

తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం అటవీ విస్తీర్ణత కలిగిన అదిలాబాద్ జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా వున్నప్పుడే 2012వ సంవత్సరంలోనే దేశంలో 42వ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌గా జన్నారం అటవీ డివిజన్లో పులుల సంరక్షణ కోసం కవ్వాల్ పులుల అభయారణ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఓ వైపు జీవనది గోదావరి మరో వైపు మహారాష్ట్ర మధ్యలో 2015.45 చ.కిలోమీటర్ల విస్తీర్ణతలో ఏర్పాటైంది. కాగా దాని కోర్ జోన్ 893 చ.కిలోమీటర్ల పరిధిగా గుర్తించడమైనది. కాగా మిగతా 1122 చ.కిలోమీటర్ల అటవీ ప్రాంతం బఫర్ జోన్‌గా ప్రకటించబడి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించివుండడం గమనార్హం. మండు వేసవిలో గరిష్ఠంగా 47 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో, చలికాలంలో 6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో సగటున 100 మిల్లీ మీటర్ల వర్ష పాతంతో మధ్య భారతంలోని ఆకురాలే స్వభావం కలిగిన అడవి 673 రకాల వృక్షజాతులు, 10 రకాల ఉభయ చరాలు, 34 రకాల సరీ సృపాలు, 310 రకాల పక్షిజాతులు, 68రకాల క్షీరదాలతో అలరారుతూ పులుల శాశ్వత ఆవాసానికి అవసరమైన వెదురతో కూడిన దట్టమైన అడవిగా గుర్తించబడినది. పులుల జీవనానికి అవసరమైన జింకలు, దుప్పులు, మెకాలు, అడవి దున్నలు, నీలుగాయిలు, సాంబారులు, అడవి పందుల లాంటి శాఖాహార జంతువుల లభ్యత పుష్కలంగా వుంటుంది. ఈ నేపథ్యంలో పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని తాడోబా, తిప్పేశ్వర్ టైగర్‌రిజర్వ్ ఫారెస్టుల నుండి కాగజ్ నగర్ టైగర్ కారిడార్ ద్వారా కవ్వాల్ పులుల అభయారణ్యానికి పులులను ఆకర్షించాలనేది అటవీశాఖ అధికారుల, వన్యప్రాణుల సంరక్షణ నిపుణుల లక్ష్యం. ఐతే వారి అంచనాలను కొంతమేర నిజం చేస్తూ తాడోబా, తిప్పేశ్వర్ పులుల అభయారణ్యాల నుంచి పులులు వలసబాట పట్టి కాగజ్ నగర్ టైగర్ కారిడార్‌లోకి ప్రవేశించడంతో పాటు ఆ ప్రాంతంలోనే స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరిగింది. ఆ పులులలో ఒకటైన ఫాల్గుణ మరో మగపులి ద్వారా రెండు దఫాలుగా గర్భం దాల్చి ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చి సూపర్ మామ్‌గా పేరు తెచ్చుకున్న వైనం గమనార్హం. ఈ సంఘటనతో పులుల సంరక్షణలో దేశ చరిత్రలో కాగజ్ నగర్ కారిడార్ గొప్పస్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రాంత రాజకీయ నాయకులు, అధికారులు సైతం దానిని తమ విజయంగా క్లైయిమ్ చేసుకోవడం జరిగింది. ఐతే స్వల్పకాలంలోనే వారి సంతోషాన్ని ఆవిరి చేస్తూ ఆ టైగర్ కారిడార్‌లో నివసిస్తున్న ప్రజలకు, పులులకు మధ్య ఘర్షణ ప్రారంభమైంది. ఆ వైరుధ్యంలోనే గతంలో దరిగాంలో రెండు రోజుల వ్యవధిలో రెండు పులులు విష ప్రయోగం తో హత్యకు గురైనవి. తదనంతరం చెన్నూర్‌లో మరోపులి కొద్దికాలం తర్వాత ములుగులో మరోపులి ఆ తర్వాత నిన్నటికి నిన్న పెంచికల్ పేట్ రేంజ్‌లో స్థిర నివాసమేర్పరచుకుని జీవిస్తున్నమరోపులి కె 8 వేటగాళ్ల చేతిలో విద్యుద్ఘాతంతో ప్రాణాలను కోల్పోయిన వైనం దిగ్భ్రాంతిని గొలిపేదే. ఈ తరహా సంఘటనలతో కవ్వాల్ బఫర్ జోన్, కారిడార్‌లోనే ఐదు పులుల కథ కంచికి చేరడంతో పాటు మిగతావి మిస్సింగ్ పులుల కోటాలో చేరుతున్న ఫలితంగా కవ్వాల్ పులుల అభయారణ్యం నిర్వహణపై పలు సందేహాలు తలెత్తుతున్న వైనం బాధాకరం. ఈ దురదృష్ట కర పరిణామాలతో 2012 నుండి



2022 వరకు కవ్వాల్ కోర్ ఏరియాలోకి ఒక్క పులి కూడా ప్రవేశించలేదు. ఎట్ట కేలకు 2022లో కడంలోని పెద్దూర్ రేంజ్‌లో చాలా తక్కు వ కాలంపాటు ఓ మైగ్రంట్ పులి బసచేసిందని అటవీశాఖాధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత కవ్వాల్ టైగర్ సాంక్చువరీ అధికారుల ఎదురుచూపులకు తెరదీస్తూ గత సంవత్సరం కె.12 గా పిలవబడుతున్న మరోపులి కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని కోర్ జోన్‌లోకి ప్రవేశించిందని అధికారులు ధృవీకరించడం జరిగింది. వివిధ రకాలైన విలువైన ఖనిజాల తవ్వకాలకోసం చేసే బ్లాస్టింగ్, కలప స్మగ్లింగ్, పశువులను మేపడం, అడవుల కాల్చివేత, బొగ్గుల తయారీకి చెట్లనరికి వేత, జింకలు, మెకాలు, సాంబారు, కుందేళ్ల వేట, రిజర్వ్‌అడవులలో పోడు నెపంతో గిరిజనేతరుల ప్రవేశం ద్వారా మానవాళి కదలికలు, అడవిలో మంటలు లాంటి కార్యకలాపాల మూలాన పులుల ఆవాసాలకు నష్టం కలుగుతుంది. తద్వార సదరు వన్యమృగాలు నూతన ఆవాసాల వేటలో జనావాసాల వైపు చొచ్చుకువచ్చే ప్రమాదాలు పెచ్చుమీరుతున్నాయి. ఈ నేపథ్యంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కేంద్రంగా కొనసాగుతున్న జన్నారం ఫారెస్ట్ డివిజన్‌లో వన్యప్రాణుల సంరక్షణ కోసం యఫ్.డి.ఓ పర్యవేక్షణ అత్యంత కీలకమైనపాత్రను పోషించేదేననే దాంట్లో ఏ సందేహం అక్కరలేదు. ఐతే దురదృష్ట వశాత్తూ రెండేళ్లుగా జన్నారం ఫారెస్ట్ డివి జన్ ఇన్‌ఛార్జ్ యఫ్.డి.ఓ ల పాలనలో కునారిల్లుతోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే మెరికల్లాంటి ఐ.యఫ్. యస్ ఆఫీసర్లు అటవీశాఖలో అందుబాటులో వున్నప్పటికీ, వారిని సమర్థత, వృత్తిపరమైన సామర్థ్యాలతో సంబంధం లేని గురుకులాల నిర్వహణకో, హైదరాబాద్ అందాలకు మెరుగులు దిద్దే ఉద్యానవన శాఖలోనో నియమిస్తూ వారి సేవలను వినియోగిస్తున్నారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో అటవీరక్షణ కోసం పనిచేసే యఫ్.యస్.ఓ ల, యఫ్.బి.ఓ ల కొరత మూలాన ఒక్కొక్కరు రెండు, మూడు సెక్షన్లు, బీట్లకు ఇన్ ఛార్జీలుగా పనిచేయాల్సి వస్తుండడంతో వారి పై ఒత్తిళ్లు పెరిగి తమ విధులకు న్యాయం చేయలేకపోతు న్నారు. నిన్నటికి నిన్న పెంచికల్ పేట రేంజ్‌లో విద్యు ద్ఘాతంతో పులి హత్య చేయబడిన సందర్భంగా ఆపెంచికల్ పేట్ రేంజ్ ఆఫీసర్ గత కొన్ని నెలలుగా కాగజ్‌నగర్ రేంజ్ కి సైతం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నందున పని ఒత్తిళ్ల తో తన రేంజ్‌లో పులి కదలికలపై ఫోకస్ చేయలేక పోయాడేమోననే భావన కలుగుతోంది. అందుకేనేమో తన క్షేత్ర స్థాయి సిబ్బందికి తగు సూచనలను, ఇస్తూ దాని పగ్ మార్కులను ట్రాక్ చేస్తూ, ట్రాప్ కెమెరాల ద్వారా దాని ప్రతి కదలికను గమనిస్తూ ఆ పులి ఏ వైపుకు పయనిస్తుందో, నిజానికది రిజర్వ్ ఫారెస్ట్‌లో వుందో లేదా ఆ సరిహద్దులను దాటి రెవెన్యూ భూములలోకి ప్రవేశించిందో లేదో తెలుసుకోవడంలో కాసింత ఆలస్యమైనందున ఆ పులి సజీవంగా కాకుండా మరణించిన స్థితిలోదొరికింది. ఈదుస్థితికి కారణంప్రభుత్వం అటవీశాఖ లో సముచిత సంఖ్యలో అధికారులను నియామకం చేయకపోవడం, ఆర్థిక వనరుల కొరత దృష్ట్యా ఒక అధికారికే రెండు మూడు బాధ్యతలను అప్పగించడమేనా ? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయా? అనేది మిలియన్ డాలర్లప్రశ్నగా మిగిలిపోతుంది. ఎందుకంటే గతంలో కాగజ్‌నగర్ ప్రాంతంలో ఎంతోఅంకిత భావం తో అటవీరక్షణ కోసం పనిచేసిన డి.యఫ్.ఓ లను తమ మాట వినడం లేదనే నెపంతో అధికార పార్టీకిచెందిన ప్రజాప్రతినిధులు చెప్పి మరీ బదలీ చేయించిన వైనం బహిరంగ రహస్యమే. అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావాసాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అటవీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పొచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్ర స్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమౌతుంది. ●

# ప్రజల అభివృద్ధికి, సంస్కృతికి భాషే ఆధారం


డా.యండి.మహబూబ్ పాషా

మానవుడు ఇతర జంతువులతో పోలిస్తే అత్యున్నత స్థాయికి ఎదగడానికి కారణాల్లో భాష ప్రధానమైనది. అనాగరికత నుండి మానవుడికి నాగరికతవైపు నడిపించేది భాష. భాష మానవుని అస్తిత్వ స్వరూపం. ఇది వ్యక్తికి ఆలోచనలు, భావ వ్యక్తీకరణకు, అనుభూతులు జ్ఞానాన్ని ఇతరులతో పంచుకునే అవకాశాన్ని కలిగిస్తుంది. మనజ్ఞానం తరం నుంచి తరం ప్రయాణించడానికి భాషే అత్యంత ప్రధానం. వేదాలు, ఇతిహాసాలు పవిత్ర గ్రంథాలు పాశ్చ్య గ్రంథాలు అన్నీ భాషకు ప్రతిరూపాలే. అధ్యయనాలు, శాస్త్ర విజ్ఞానం ఇవన్నీ భాష ఆధారితమే. అటువంటి భాష బోధనల మనుగడకు ఇప్పుడు ప్రమాదం పొంచిఉంది. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు బోధన, పుస్తకాల రచన, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చరిత్ర ఇవన్నీ భాష ద్వారానే సాధ్యమవుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన భాషా శాస్త్రాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి విస్మరించే ప్రయత్నం చేస్తుంది. మాతృభూమి నుండి మానవ సంబంధాలను దూరం చేస్తున్నట్టు భాషా శాస్త్రాలను విద్యార్థులకు దూరం చేస్తున్న ప్రయత్నం జరుగుతుంది. డిగ్రీ విద్యా వ్యవస్థలో భాషా బోధనలపై తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల పై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత విద్యా మండలి డిగ్రీ విద్యావ్యవస్థలో క్రెడిట్‌ల క్రీడ మొదలుపెట్టింది. యుజిసి ఆదేశాలంటూ లాంగ్వేజ్ మనుగడని ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం డిగ్రీవ్యవస్థలో భాషా శాస్త్రాల బోధనకు 20 క్రెడిట్లతో భాషా బోధనలు జరుగుతున్నాయి. అవి ఫస్ట్‌ఇయర్లో 4+4 క్రెడిట్‌లు సెకండ్ ఇయర్‌లో 3+3 క్రెడిట్‌లు థర్డ్ ఇయర్లో 3+3 క్రెడిట్‌లుగా మొత్తం 20 క్రెడిట్లో భాషాబోధన జరుగుతున్నాయి. అలాంటిది భాషా బోధనల క్రెడిట్లను కుదించే కుట్ర జరుగుతుంది. ఇదే జరిగితే తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనలు చేసే అధ్యాపకుల జీవితాలు ఛిద్రమైపోతాయి. ప్రభుత్వ, ఎడెడ్, ప్రైవేటు ఇలా ప్రతి కళాశాలలో సగానికి సగం భాషా పండితులు రోడ్డున పడతారు. అంతే కాకుండా డిగ్రీ తర్వాత పీజీ చేయాలనే విద్యార్థుల ఆకాంక్షకు క్రెడిట్‌ల కోత అడ్డుకట్ట వెయ్యనుంది. దీనిని యావత్తు భాష ప్రేమికులు ముక్తకంఠంతో క్రెడిట్‌ల కోతను వ్యతిరేకిస్తున్నారు. డిగ్రీలో భాషా బోధనకు 20 క్రెడిట్ లేకుంటే విద్యార్థి భావోద్వేగం, మానవీయ విలువలు, విజ్ఞాన వికాసంకుంటుపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విజ్ఞాన రంగ పోకడలు పెరిగిపోతున్న తరుణంలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భాషా బోధనలను క్రెడిట్‌ల పేరుతో కోత పెడితే భాషా శాస్త్రాలు అధో:పాతాళానికి తొక్కబడతాయని, మానవుని చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాల ఆయుపట్టు భాషా శాస్త్రాలు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన భాషా శాస్త్రాలను విస్మరిస్తే మానవ జీవన గమనంలో వచ్చేమార్పులు అత్యంత భయానకంగా ఉంటాయి. టెక్కు హైటెక్ విద్యాభ్యాసం చేస్తున్న ప్రస్తుత విద్యార్థికి, మానవ విలువలు జోడించి టెక్నాలజీని సహితం మానవాళి వికాసానికి వినియోగించేలా చేసే బోధనలు భాషా బోధనా శాస్త్రాలు. ఇటువంటి భాష శాస్త్రాలను విస్మరిస్తే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉంది. దేశభాషలందు తెలుగు లెస్స అని గర్వంగా చెప్పుకునే తెలుగోడి తెలుగు భాషను అభివృద్ధిపరిచి భావితరానికి అందించాలనే ఆలోచన లేనిపాలకవర్గాలు ఒక్కసారి ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భాషా బోధనలను పూర్తిస్థాయిలో కొనసాగిస్తూ, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనల క్రెడిట్లను యధాతథంగా ఉంచి మానవ సంబంధాలను, డిగ్రీలో భాషా బోధనలను బలోపేతానికి కృషి చేయాలి. ●

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

రామ కిష్టయ్య సంగన భట్ల

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్లు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపువృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవిఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమతలేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేనిస్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధరంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలుచేయాల్సిన పనులను సైతం వీరేచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్ల వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మిక శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలనిభారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టంచేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల




చేత పనిచేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసేచోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపుపిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికిమించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలలదినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయికూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్నిఉన్నా చాలామంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్ననిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతుమందిమన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5నుండి 15 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదుకాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకుకార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్నిఅమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి




## కమల్‌హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు

### క్షమాపణ చెప్పను.. కర్ణాటకలో 'థగ్‌లైఫ్' విడుదల ఆపేస్తా: కమల్

**బెంగళూరు, జూన్ 3:** తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటకహైకోర్టు తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కును ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది. ఈవివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు 'ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది. 'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా, లేక భాషావేత్తనా, ఏ ఆధారాతో ఆ వ్యాఖ్యలు చేశారు, కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు, కేవలం క్షమాపణలే కదా. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు

గురువారం విడుదలకానున్న కమల్ హాసన్ సినిమా థగ్ లైఫ్‌ను ఈ సందర్భంగా న్యాయస్థానం పరోక్షంగా ప్రస్తావించింది. కన్నడ భాషను ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి. కర్ణాటకలోనూ కోట్లు సంపాదించుకోవచ్చు. మీకు కన్నడ ప్రజలు అక్కర్లేదని భావిస్తే ఆదాయాన్ని వదులుకోండని కమల్‌ను హైకోర్టు కోరింది. పబ్లిక్ సెంటిమెంటును ఎవరు దెబ్బతీసినా తాము ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చింది. కన్నడ ప్రజలను బాధ పెట్టేలా మాట్లాడింది మీరు, ఇప్పుడేమో క్షమాపణ చెప్పనని వాదిస్తున్నారు. కర్ణాటక ప్రజల సెంటిమెంట్‌ను మీరు తక్కువ అంచనా వేశారు. నా మాటల వల్ల ఎవరికైనా బాధ కలిగి ఉంటే క్షమించండి అనిమీరుప్రకటించండి అని కమల్‌కు న్యాయమూర్తి నిర్దేశించారు. కన్నడ ప్రజలకు కమల్ హాసన్ క్షమాపణ చెప్పకుంటే థగ్ లైఫ్ సినిమాను తమ రాష్ట్రంలో రిలీజ్ చేయనిచ్చేది లేదని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్నింగ్ ఇచ్చింది. అయితే తాను క్షమాపణ చెప్పేది లేదని ఇప్పటికే కమల్ స్పష్టం చేశారు. తాను మాట్లాడిన దాంట్లో తప్పేం లేదన్నారు. ఇది ప్రజాస్వామిక దేశమని, చట్టంపై తనకు నమ్మకం ఉందన్నారు. ఇదే విషయమై కర్ణాటక ఫిలింఛాంబర్‌కు లేఖరాసారు. తమిళ, కన్నడ ప్రజలు ఒకే కుటుంబం అన్నదే తన ఉద్దేశ్యం తప్ప కన్నడ భాషను తక్కువచేసి మాట్లాడాలన్నది నా అభిమతం కాదని అన్నారు.

**కర్ణాటకలో విడుదలచేయడంలేదు...!**

కాగా థగ్‌లైఫ్ సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని కమల్‌హాసన్ నిర్ణయించారు. థగ్‌లైఫ్ సినిమా ఈవెంట్‌లో కన్నడభాషపై చేసిన వ్యాఖ్యల పట్లరేగిన దుమారంపై కర్ణాటక హైకోర్టుకూడా కమల్‌కు చురకలు వేసింది. ఈక్రమంలో సిని మాను నిషేధిస్తామని ప్రకటించిన కర్ణాటక ఫిలిం ఛాంబర్‌కు ధీటుగా ఈ సినిమాను ఇప్పటికిప్పుడు కర్ణాటకలో విడుదలచేయాలని భావించడంలేదని కమల్ హాసన్ స్పష్టంచేసారు.

వివాదం ఇలాగేఉంటే కర్ణాటకలో థగ్‌లైఫ్ సినిమా విడుదల చేయరని న్యాయవాది కోర్టుకు తెలిపారు. కెఎఫ్‌సిసితో సంప్రదింపులు జరిపేందుకు గాను వారం గడువు ఇవ్వాలని నిర్మాత న్యాయవాది కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 10కి వాయిదావేసింది.



## జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?

### ప్రధాని హాజరుపై ఇంకా సందిగ్ధం

#### కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి శిఖరాగ్ర సదస్సు

**న్యూఢిల్లీ, జూన్ 3:** కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది దౌత్యపరమైన వైఫల్యమని పేర్కొంది. ఆరేళ్ల కాలంలో ప్రధాని మోడీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్యదేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు.

ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్ కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గతఆరేళ్లలో ప్రధాని మోడీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్‌మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయనితెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు.

భారత్ పాకిస్థాన్ మధ్య వర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానంమేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరి గిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందు తున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

## విద్యార్థులకు ఒకటో తరగతి నుంచే బేసిక్ మిలటరీ శిక్షణ

### మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెల్లడి!

**ముంబయి, జూన్3:** మహారాష్ట్రలో ఇకపై 1వ తరగతి నుంచే విద్యార్థులకు బేసిక్ మిలిటరీ శిక్షణ నివ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లోదేశభక్తి, క్రమశిక్షణ,శారీరక వ్యాయామం వంటి సద్గుణాలు పెంపొందించడానికి బేసిక్ మిలిటరీ శిక్షణ ఇస్తామని మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే పేర్కొన్నారు. దీనిద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే విషయంపై వారికి అవగాహన ఉంటుందన్నారు. దీనికోసం విద్యార్థులకు మాజీ సైనికులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మాజీ సైనికులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశం పట్ల ప్రేమ పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారని విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి క్రీడా ఉపాధ్యాయులు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్, స్కౌట్స్, గైడ్స్‌తో పాటు 2.5 లక్షల మంది రిటైర్డ్ సైనికుల సహాయం తీసుకుంటామని దాదా భూసే పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు తెలిపారు.

## మేము మీ భాగస్వామిగా ఉంటాం

### చైనాకు యూనస్ వినతి



**ఢాకా, జూన్ 3:** చైనా అత్యధిక పెట్టుబడులు పడితే తమ దేశ ఆర్థిక వ్యవస్థ మలుపు తిరుగుతుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. చైనా–బంగ్లా వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన సదస్సును యూనస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వెంటావో ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనస్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా తయారీరంగంలో చైనా కంపెనీలు పేరుగాంచాయన్నారు. చైనాతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు. తమ దేశంలో బీజింగ్ పెట్టుబడులు పెడితే దేశ ఆర్థికవ్యవస్థ మలుపు తిరుగుతుందన్నారు. ఇక, దేశ ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా తాము ఉన్నట్లు తెలిపారు. పెట్టుబడులు మెరుగుపరచడం, చట్టాలను క్రమబద్ధీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు యూనస్ కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఇటీవల యూనస్ చైనాలో పర్యటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా భేటీ అయ్యారు. బంగ్లా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి చైనా నుంచి పెట్టుబడులను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టులో పాల్గొనడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతించింది. డ్రాగన్ ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని, ఆ దేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజ్‌ను మాఫీ చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని కోరారు.



## 24 గంటల్లో 1,430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం

### రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి

**మాస్కో, జూన్ 3:** ఒకవైపు రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చర్చలకు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు ఇరదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పై తమ బలగాలు చేసిన దాడుల్లో 1,430 మందికిపైగా ఆ దేశ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కీవ్‌లో డ్రోన్లు, క్షిపణులు, సాయుధ పోరాట వాహనాలు, ఫిరంగి తుపాకులను ధ్వంసం చేశామన్నారు. మరోవైపు మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో తమ సైన్యం దాదాపు 1 మిలియన్ రష్యన్ సైనికులను హతమార్చిందని ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ ఆఫీస్ ప్రకటించింది. యుద్ధంలో మొత్తం 9,90,800 మంది రష్యన్ సైనికులు మరణించారని.. అందులో 1,100 మంది సైనికులు గత 24 గంటల్లో మరణించారని పేర్కొంది. తమ దాడుల్లో రష్యా 10,881 ట్యాంకులు, 22,671 సాయుధ పోరాట వాహనాలు, 50,607 ఇంధన ట్యాంకులు, 28,623 ఫిరంగి వ్యవస్థలు, 1,402 బహుళ ప్రయోగ రాకెట్ వ్యవస్థలు, 1,176 వైమానిక రక్షణ వ్యవస్థలు, 384విమానాలు, 41 యుద్ధ విమానాలు, 336 హెలికాప్టర్లు, 38,748 డ్రోన్లు, 28 నౌకలు, ఒకజలాంతర్గామిని కోల్పోయిందని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ తెలిపారు.

రష్యా, ఉక్రెయిన్ మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లోని సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగ శాఖ మంత్రి హాకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్లు ఏ వర్గమూ ప్రకటించలేదు. ఈ చర్చలకు ముందు ఉక్రెయిన్ రష్యాపై అతిపెద్ద దాడి చేయడం గమనార్హం. దీనిని ప్రతిగా మాస్కో సైతం ఉక్రెయిన్‌లో 1,000 కిలోమీటర్ల దూరం వెళ్లి.. 472 డ్రోన్‌లతో విరుచుకుపడింది.

## జస్టిస్ వర్మను ప్రాసిక్యూట్‌చేయాలి

### చీఫ్‌జస్టిస్‌కు బాంబే లాయర్స్ అసోసియేషన్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్ 3:** జడ్జి ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు జడ్జి యశ్వంత్‌వర్మను ప్రాసిక్యూట్ చేయాలని కోరుతూ బాంబే లాయర్స్ అసోసియేషన్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయికి లేఖరాసింది. అప్పటి చీఫ్‌జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇటీవలే రాష్ట్ర పతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసులు, జడ్జి స్పందనను కూడా తెలియజేస్తూ లేఖరాసారు. కాగా బాంబే లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ ఎం అబ్ది, కార్యదర్శి ఏక్‌నాథ్ ఆర్ ఢోకలేలు సంతకంచేసిన లేఖను అసోసియేషన్ చీఫ్‌ఝస్టిస్‌కు పంపించింది. ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం గతనెల 21వ తేదీ దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించడంతో బిఎల్‌ఎ లేఖరాసింది. విచారణకు ముందుగానే దాఖలుచేసిన పిల్ అని సుప్రీం కోర్టు కొట్టివేసింది. పిటిషనర్లు సరైన అధికార యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించింది. జడ్జిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌తో పాటు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని డిమాండ్‌చేసింది.

## హానీమూన్‌కు మేఘాలయ వెళ్లిన జంట అదృశ్యం!



### భర్త మృతదేహం లభ్యం, ఆచూకీ తెలియని భార్య..

**భోపాల్, జూన్ 3:** గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ (29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్యసోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రాలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20 కిలోమీటర్ల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో స్పందించాడు. 'నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేధించేందుకు సిబిఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా కానీ నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకొనేందుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీవర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకుని వెళ్లాడు ఆ వాచి చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైంది. అని వివరించాడు. 'నా సోదరుడి హత్య, అతడి భార్యఅదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్, రెస్టారెంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలి ' అని కోరాడు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగగా, 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయాకు వెళ్లారు. అయితే ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకుని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడపార్క్‌చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారనితెలిపారు. రాత్రిఅక్కడబసచేసి మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ , సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.

## భారత్‌ను టార్గెట్ చేసేవారికి దూరంగా ఉండండి

### కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

**ఒట్టావో, జూన్ 3:** భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వకమైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు.

వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నో యేళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీసెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇది మాత్రమే ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు.

## 'సిందూర్'పై ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేయాలి

### ప్రధానికి 16 ప్రతిపక్షాల డిమాండ్



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు ప్రత్యేకపార్లమెంటు సమావేశం ఏర్పాటుచేయాలని దేశంలోని 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్‌చేసాయి. ఇండియాకూటమి పార్టీలు ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసాయి. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడి, సమాజ్‌వాదిపార్టీ, శివసేన(యుబిటి) పార్టీలప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపిలు ఇందుకు సంబంధించి ఒక లేఖపై సంతకాలుచేసి ప్రధానమంత్రికి అందించాలని నిర్ణయించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఆపరేషన్ సిందూర్, పహల్గాంవ్ దాడి జమ్ము సరిహద్దుల్లో ఇళ్లు నష్టపోయినవారికి సాయం వంటి వాటిపై చర్చించాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్‌రమేష్, దీపేంద్ర హూడా, టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్, ఎస్‌పీ రామ్‌గోపాల్ యాదవ్, ఆర్‌జెడి మనోజ్‌ఝా, శివసేన యుబిటి సంజయ్‌రౌత్‌లు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. డిఎంకె పార్టీ ఎంపిలు కూడా సమావేశానికి వచ్చారు. కరుణానిధి శతజయంతి కార్యక్రమాలుండటంతో సంతకాలు చేసి వెళ్లిపోయారు. ఎన్సీపీ, సిపిఎం, ఐఎంఎల్, సిపిఐ, ఆర్‌ఎస్‌పీ, విడుదలై చిరుతైగల్ కట్చి, కేరళ కాంగ్రెస్, ఎండిఎంకె, సిపిఐఎంఎల్, లిబరేషన్ వంటివారు కూడా ఈ లేఖపై సంతకాలుచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం సమావేశానికి హాజరుకాలేదు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలని ప్రత్యేక లేఖరాయాలని నిర్ణయించింది. ఎన్సీపీ ఎస్‌పి కూడా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలన్న పార్టీల కూటమిలోకి రాలేదు. ప్రతిపక్ష పార్టీలు ఎక్కువశాతం పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత ప్రత్యేక సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయడంలేదన్న వాదనలు లేవదీస్తున్నారు.

## నెతన్యాహు మోస్ట్ వాంటెడ్ ఢిల్లీలో వెలిసిన పోస్టర్లు

**న్యూఢిల్లీ,జూన్ 3:** గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు తీవ్రమవుతున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో ఒక అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును వాంటెడ్ అంటూ పేర్కొంటూ వెలసిన పోస్టర్లు, బెల్జియం దౌత్య కార్యాలయ ప్రాంగణంలో కనిపించడం సంచలనంగా మారింది. ఈ ఘటనకు బాధ్యుడని భావిస్తున్న ఎంబసీ సిబ్బంది ఒకరిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చాణక్యపురి లోని దౌత్యవేత్తల నివాస ప్రాంతంలోని బెల్జియం ఎంబసీ కాంపౌండ్‌లోని రెండు స్తంభాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోటోతో కూడిన వాంటెడ్ పోస్టర్లు దర్శనమిచ్చాయి.

## ప్రీమియం ప్రభుత్వానిది.. బెనిఫిట్ అదానీకి!



### రాహుల్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రభుత్వరంగంలోని ఎల్ఐసి ఆదానిగ్రూప్‌లో ఐదువేల కోట్లు పెట్టుబడులు కుమ్మరించడంపై తీవ్ర ఆరోపణలుచేసారు. ప్రీమియం ప్రభుత్వానిది, బెనిఫిట్ ఆదానికి అని వ్యాఖ్యలుచేసారు. ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వ సంస్థల నిధులు దుర్వినియోగంచేస్తున్నారని, ప్రభుత్వసంస్థల నిధులు భారీ మొత్తంలో పెట్టుబడులు ఎందుకు పెట్టారో తెలియజెప్పాలన్నారు. మనీ, పాలసీ, ప్రీమియంలు ప్రభుత్వానివని, సెక్యూరిటీ, సర్దుబాటు, బెనిఫిట్ మొత్తం ఆదానికి చేకూరుస్తున్నారని రాహుల్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఆదాని పోర్టులు, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లు భారత్‌లోని అతిపెద్దసమీకృత రవాణా సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 15 ఏళ్ల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లను ఆదాని సెజ్ ఎల్ఐసినుంచి సమీకరించింది. ఈ ఎన్‌సిడి లకు సాలీనా7.75 కూపన్‌రేటును ప్రకటించింది.

ఆప్‌సెజ్ ఆర్థిక స్థిరత్వం పటిష్టంగా ఉందని, దేశీయంగా క్రెడిట్‌రేటింగ్ స్థిరంగాను, ట్రిపుల్ ఎ రేటింగ్‌తో ఉంది. కాగా వీటిని ఎల్ఐసి పూర్తిగా కొనుగోలుచేసింది. బిఎస్ఇలో ఈ డిబెంచర్లను లిస్టింగ్ చేస్తున్నట్లు ఆప్‌సెజ్ ప్రకటించింది. ప్రజలనుంచి ప్రీమియం రూపంలో వసూలు చేసిన సొమ్మును ఎల్ఐసి భారీ ఎత్తున ఆదాని గ్రూపులో పెట్టుబడులుపెట్టిందని ఆరోపించారు. ఎల్ఐసి ప్రభుత్వరంగంలోని ఆర్థిక సంస్థ కాగా భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది.

# నగర, పట్టణ ప్రాంతాల్లో చెత్త సమగ్ర నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:**, నగర,పట్టణ ప్రాంతాల్లో అధ్వాన్నంగా మారుతున్న చెత్త సమగ్ర నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. సర్క్యులర్ ఎకానమి పేరుతో ప్రస్తుతం సేకరిస్తున్న చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను ఆదాయ వనరులుగా గుర్తించింది. అక్కడే చెత్తను నిర్వహించడంతోపాటు సేకరించిన వస్తువులనూ అక్కడికక్కడే కొనుగోలుదారులకు అమ్మే విధంగా ప్రణాళిక సిద్ధం చేసింది. మిగిలిన పొడిచెత్త నుండి విద్యుత్ తయారీకి గుంటూరు, విశాఖపట్నంలో ఉన్న చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని నిర్ణయించారు. దీనిపెముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. చెత్త నుండి సేకరించే మెటీరియల్ ఎవరు కొంటారు, ఎవరికి అమ్మాలనే అంశాలపై సంస్థ ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం నగర ప్రాంతాల్లో సేకరిస్తున్న చెత్త నుండి ప్లాస్టిక్, గ్లాసు, పేపర్, కార్డ్‌బోర్డు, క్లాత్ వంటి తొమ్మిది రకాల వస్తువులను వేరు చేయనున్నారు. దీనికోసం ప్లాంట్లలో ఆధు నాతన పద్ధతితో యంత్రాలను వినియోగించ నున్నా రు. అక్కడ మానవ వినియోగాన్ని తగ్గించనున్నారు. మిగిలిన చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. దీనికోసం కడప, కర్నూలు, విశాఖపట్నం, గుంటూరులో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు కంపోస్ట్ ఎరువుల తయారీ కూడా చేపట్టనున్నారు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆహార వ్యర్థాల ద్వారా కంపోస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో నున్నారు. సేంద్రీయ ఎరువుల ద్వారా పొలాల్లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. డంపింగ్ యార్డులు లేకుండా చర్యలు చెత్త నిర్వహణలో భాగంగా నగర ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు ఎత్తేయనున్నారు. ఇప్పటికే చెత్త నిర్వహణ పట్టణ ప్రాంతాలకు పెద్ద సమస్యగా ఉంది. నగరాల్లో తయారయ్యే చెత్తను చుట్టుపక్కల గ్రామాల సమీపాల్లోని ప్రభుత్వ స్థలాల్లో వేస్తున్నారు. అక్కడ ఇదొక పర్యావరణ సమస్యగా తయారవుతోంది. దీని తరలింపు కూడా ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉండటంతో చెత్తను ఎక్కడికక్కడ సేకరించి ఆదాయ కేంద్రాలకు తరలించనున్నారు. భవిష్యత్‌లో డంపింగ్ యార్డులు లేకుండా చేయాలనేది తమ ఉద్దేశంగా ఉం దని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1000 టన్నులకుపైబడి చెత్త ఉత్పత్తి అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న చెత్తను కూడా కలిపితే ఇది ఇంకా పెరుగుతుంది. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త నిర్వహణపై దృష్టి సారించారు. సేకరించిన చెత్తను రాష్ట్రంలో 52 పాయింట్లకు తరలించనున్నారు.

అక్కడ చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను వేరుచేసి వాటిని అమ్మడం ద్వారా సంపద సృష్టి కేంద్రాలుగా మార్చనున్నారు.




## ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలి : మంత్రి అనగాని

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు . ఐదేళ్ల ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తప దినంగా నిర్వహించుకోవాలి. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండున్నానే అని అనగాని విమర్శించారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.



## డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలి

### - ఎంపి డాక్టర్ గురుమూర్తి

**వెంకటగిరి, జూన్ 3, ప్రభాతవార్త** డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ లేక రాసినట్లు తెలిపారు. తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి లేఖ రాసినట్లు తెలిపారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాకి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు.

## వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం!

### చంద్రబాబు హామీలు..లోకేష్ రెడ్‌బుక్‌పై నిలదీద్దాం!

### చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి

**చంద్రగిరి, జూన్ 3 ప్రభాతవార్త:** వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక నాగాలమ్మ మలుపు వద్ద గల ఓ కల్యాణ మండపంలో మంగళవారం వైసిపి చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కో+సం చంద్రబాబు అలివిగాని హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు నిధులు లేవని చెప్పడం ప్రజలను నిలువునా మోసం చేయడమే అన్నారు. నయవంచనతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం (జూన్ 4న) వెన్నుపోటు దినం కార్యక్రమం ద్వారా టవర్ క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ పరిశీలకుడు, ప్రత్యేక ఆహ్వానితుడు చావా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుండే అమలు చేయడం ప్రారంభించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఫలితాలు వెళ్ళడికాగానే వైసిపి నాయకులు, కార్యకర్తలపై భౌతికదాడులు, ఆస్తుల విధ్వంసం చేపట్టినట్లు దుయ్యబట్టారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

## అపోలో యాజమాన్యం నుండి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి విముక్తి కల్పించండి

### - నిజ నిర్ధారణ కమిటీ ఎదుట ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ నాయకులు

**చిత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం నుండి విముక్తి కల్పించి సామాన్య రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ ఎదుట చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కోరారు. చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకున్న నిర్లక్ష్య వైద్య సేవలపై అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సభ్యులు మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విచారణ నిర్వహించడంతో ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కలిసి అపోలో ఆసుపత్రి వైద్యులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం వ్యాపార కేంద్రంగా మార్చి అది ఒక రీసెర్చ్ సెంటర్‌గా రెఫరల్ ఆసుపత్రిగా తప్ప పేద బడుగు వర్గాల ప్రాణాలతో చెలగాటమడుతున్నదని సాక్ష్యాలతో కమిటీ సభ్యులకు వివరించారు. ఇటీవల చిత్తూరు ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన దుర్గను ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు వున్నప్పటికీ ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా కట్టు కట్టి పంపడంతో ఆమె మృతి చెందిందని కమిటీ కో-ఆర్డినేటర్, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం కమిటీ సభ్యులకు వివరించారు. అలాగే రెండు రోజుల క్రితం యానాది కులానికి చెందిన 4 సంవత్సరాల పసిపాప సర్జరీ చేసుకోవడానికి అసుపత్రికి వస్తే ఇక్కడ చేయడం సాధ్యం కాదని రెఫర్ చేశారని, తాను దగ్గరుండి ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బులు చెల్లించి సర్జరీ చేయడం జరిగిందన్నారు. ఒక నిరుపేద మహిళ తలకు గాయమై సోమవారం చికిత్స నిమిత్తం చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఎలాంటి పరీక్షలు నిర్వహించి కుట్లు కుట్టి పంపడం జరిగిందన్నారు. ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చెప్పిన విషయాలను ఆలకించిన కమిటీ సభ్యులు ఇక్కడ చెప్పిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల నుండి పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, అపోలో సంస్థ వ్యాపార ధృక్పదంతో ఆసుపత్రిని నిర్వహిస్తుండటంతో రోగులకు సరైన న్యాయం జరుగడం లేదని, నిష్పక్షపాతంగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కోరారు. ఇప్పటికే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో నుండి రక్షించాలని కోరుతూ 27 వేల మందికి పైగా ప్రజలు సంతకాలు చేశారన్నారు.

## క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి, స్నేహభావాలు పెంపొందుతాయని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులో మంగళవారం సమ్మర్ క్రికెట్ కోచింగ్ పూర్తిచేసుకున్న క్రీడాకారులకు శిక్షణ సర్టిఫికెట్లను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి రాజగోపాల్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ రాజేంద్ర నెల రోజుల సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమని ప్రశంశించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు బాలురు విశేష ప్రతిభ ప్రదర్శించి 14 పతకాలు సాధించటంపట్ల ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అభినందించారు. జగ్గయ్యపేట, మణుగూరు బాలురు పొలది వివేక్, కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ, కూచిపూడి రేవంత్ హైదరాబాద్ నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్‌షిప్ టోర్నిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విషయం విదితమే. ఈసందర్భంగా మంగళవారం తనను కలిసిన విజేతలతోపాటు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, పొట్టాబత్తిన సందీప్‌లను వీరు అభినందించారు. జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డు కూడలివద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేస్తున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానించినట్లు విగ్రహ ప్రతిష్ట కోర్‌కమిటి ప్రతినిధులు మంగళవారం తెలిపారు.

## గుకేశ్‌ది చరిత్రాత్మక విజయం ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా గుకేశ్‌ను అభినందించారు. గుకేశ్ చరిత్రాత్మక విజయం సాధించారు. భారత చెస్ రంగంలో ఇదో స్ఫూర్తివంతమైన అధ్యాయం. ఏపీలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. అంతర్జాతీయంగా గుర్తింపురావడానికి కృషి చేస్తుంది అని "ఎక్స్"లో పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ సిల్లైజకి సిఎస్ కె.విజయానంద్‌తో భేటీ

**విజయవాడ,3 జూన్.ప్రభాతవారప్రతినిధి:** అస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిల్లైజకి, డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్స్టన్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈసందర్భంగా వారు వివిధ అంశాలకు సంబంధించి కొద్ది సేపు సిఎస్ కె. విజయానంద్ తో చర్చించారు. రాష్ట్రానికి ఆయా రంగాల్లో పరిపూర్ణ సహకారం అందిస్తామని అస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిల్లైజకి, డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్స్టన్ తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని సంబరాలు చేసుకుంటారు?

### - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఏం చేశారని సంబరాలు చేసుకుంటారు..? సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అమలు చేయనందుకా, ఇంటింటికి వచ్చి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిలుపుదల చేసినందుకా..? అని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా దగా చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు ఋణ వెల్లడించారు. మంగళవారం అనంతపురం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడితే అమరావతి అంటున్నాడని, ఒక ప్రాంతం అభివృద్ధి పేరుతో ఇతర ప్రాంతాలను దూరంగా నెట్టివేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. సీఎంకు అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలు కనపడవా అని ఆయన ప్రశ్నించారు. గాలేరు నగరి ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని, రాయలసీమ ఎత్తి పోతల పథకం ఊసే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కనిపించని భయానక వాతావరణం కనిపిస్తోందన్నారు. ఇన్నాళ్లు వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు సహాయం అందుతోందా..? సూపర్ సిక్స్ పథకాలు తమకు అందేది ఎన్నడూ అని ప్రజలను భయం వెంటాడుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన చేసేందుకు వైసిపి యత్నిస్తోందని, అందులో భాగమే జూన్ 4వ తేదీన నిరసన కార్యక్రమాలు అన్నారు. శింగనమల నియోజకవర్గానికి సంబంధించి నార్పల మండల కేంద్రంలో నాలుగో తేదీన పెద్ద ఎత్తున వెన్నపోటు దినాన్ని నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో కార్యక్రమం, ప్రజలంతా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా లక్షా40వేల కోట్ల వరకు అప్పులు చేశారన్నారు. ఏడాది కాలంలో 70 వేల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాల్సి ఉన్నా... ఒక రూపాయి కూడా అందించలేదన్నారు. గతంలో ఇంటి వద్దకే రేషన్ అందిస్తుంటే ఈరోజు మళ్లీ రేషన్ దుకాణాల వద్దకు ప్రజలను పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. ఓవైపు అమరావతి అంటూ మరోవైపు అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతాలకు ద్రోహం చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రజలకు ఏమి చేయకుండా అన్ని తానే చేశానని మళ్లీ మాటలు చెప్పుకుంటున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పే విధంగా వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు శైలజనాథ్ తెలిపారు. వైసీపీ ఆధ్వర్యంలో నాలుగో తేదీన జరిగే నిరసన కార్యక్రమాలు అన్ని శాంతియుత పద్ధతుల్లో జరుగుతాయన్నారు. ఆయా నియోజకవర్గాల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మూడు సర్వజన ఆసుపత్రుల్లో క్యాథ్ ల్యాబ్‌లు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు. శ్రీకాకుళం, తిరుపతిలోని సర్వజన ఆసుపత్రుల్లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో గుండె పరీక్షల నిర్వహణకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు విశాఖలోని చాతీ ఆసుపత్రిలో తొలిసారిగా సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు రూ.27 కోట్లు వెచ్చించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. క్యాథ్ ల్యాబ్‌లయంత్రాల ఖరీదుకు రూ.17 కోట్లు ఖర్చు చేయనుంది.

## వేదోక్తంగా ప్రారంభమైన నవగ్రహ మండప ప్రతిష్ఠ

**ఇంద్రకీలాద్రి, జూన్ 3, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మంగళవారం నవగ్రహ మండప ప్రతిష్ఠ కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధివాసం, మండప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు వేదమంత్ర పఠనాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, మల్లేశ్వర శాస్త్రి, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పూజాదికాలు నిర్వహిస్తున్న దృశ్యం

## 'అమృతపథకం'లో భారీస్థాయిలో అవినీతి

### :కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి (నెల్లూరు), జూన్ 3, ప్రభాతవార్త :** కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రవేశపెట్టిన అమృతపథకం పనుల్లో వైసిపి పాలనలో భారీస్థాయిలో అవినీతిచోటుచేసుకుందని, కోట్లాదిరూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తనదైనశైలిలో తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణాస్త్రాలు సంధించారు. జూన్ 4వ తేదీకి ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పురప్రముఖులు, వివిధ వర్గాలవారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, వైసిపిపాలన 5యేళ్ల కాలంలో జరిగిన విధ్వంసంపై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణమండపంలో "పవర్‌పాయింట్ ప్రజంటేషన్" ఇచ్చారు. జర్నలిస్టుల ముసుగులో అమృతపథకం పైలాన్ విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. అమృతపథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం తెలుసుకుని, దానిని కూల్చవద్దని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమీషనర్, తహశీల్దార్లకు 2020 ఏప్రిల్ 10వ తేదీన జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందచేయడం జరిగిందన్నారు. అదే రోజున ఆనాటి వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీరాత్రి జరిగిన విధ్వంసం, మందాటి చెరువులో వాటి శిథిలాల వీడియోను ఎమ్మెల్యే దగుమాటి ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్‌క్లబ్ వద్దని, జర్నలిస్టులు వాదించినా మాజీ ఎమ్మెల్యే పెడచెవినపెట్టారని, 11వ తేదీ అర్ధరాత్రి పైలాన్‌ను కూల్చివేసి 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్‌లో జరిగిన అవినీతి కనబడకుండా ఉండడానికి జర్నలిస్టులను అడ్డుపెట్టుకుని ప్రెస్‌క్లబ్ ఏర్పాటుచేస్తానని వారిని నమ్మించి మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్టులు మౌనంగా ఉండడంతో అప్పట్లో వార్తలు వెంటనే రాలేదన్నారు. ప్రభుత్వ ఆస్తి పైలాన్ ధ్వంసమైతే ఆ పైలాన్‌ను ఆఫ్ట్రాల్ అంటూ ప్రతాప్‌రెడ్డి మాట్లాడడం దుర్మార్గమన్నారు. 57.92 కోట్లతో అమృతపథకం టెండర్లను కెఎస్‌ఎల్‌ఆర్ కంపెనీ దక్కించుకుందన్నారు. ట్యాంకులు మాత్రమే కట్టారన్నారు. 160 కిలోమీటర్ల పైప్‌లైనుకుగాను 83 కిలోమీటర్ల పైప్‌లైను వేయకుండా 13కోట్లు దోచుకున్నారన్నారు. ఈ డబ్బులు ఎవరిజేబుల్లోకి వెళ్లాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్‌లైన్ వేయకుండా త్రాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం 5యేళ్ల నీటి ట్యాంకర్లతో 9.55కోట్లరూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడంవల్ల అమృతపథకం కింద ప్రజలనుండి వసూళ్ల కావాల్సిన నీటిపన్ను 4.51కోట్లరూపాయలను కోల్పోవలసి వచ్చిందన్నారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు వివరాలు వెల్లడించాలి : సిపిఎం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం -బనకచర్లల ప్రాజెక్టు పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టును స్వీయ ఆర్థిక (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి చెప్పినట్లు అధికారులు ప్రకటించారు.. అంటే దీని అర్థం ఏమిటి ? ఇది ఎలా అమలవుతుంది ? ప్రజలపై భారాలు వేస్తారా ? పూర్తి ప్రాజెక్టు వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఆచరణ సాధ్యం కాని ఈ భారీ ప్రాజెక్టు చుట్టూ తిప్పి తక్షణం పూర్తి చేసుకోగలిగిన వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడే నీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం తగునా ? అని ప్రశ్నించారు.

## వెన్నుపోటు- గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే పరిమితం

### కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే వైఎస్ఆర్‌సిపి ధర్నాల డ్రామా : టిడిపి ధ్వజం

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** నవరత్నాల పేరుతో నవ మోసాలుచేసి పేద ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైఎస్ జగన్మోహనరెడ్డి తాను చేసిన అవినీతి కుంభకోణాల నుండి ప్రజల దృష్టిమరల్చేందుకు ధర్నాల డ్రామా మొదలుపెట్టిందని, వెన్నుపోటు-గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే సొంతమని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివాసంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఇంత వరకు ఏప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేసిందన్నారు. బిసిల వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డంపెట్టుకుని లక్షకోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి శివకుమార్ స్థాపించిన వైసిపిని కబ్జాచేసి అతడ్ని వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. ఎత్తుకుని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్తసంబంధానికి వెన్నుపోటు పొడిచి, ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అన్నక్యాంటీన్లు రద్దుచేసి పేదల వెన్నుపోటు పొడిచి, ఐదేండ్ల పాలనలో 85 శాతం హామీలకు ఎగనామంపెట్టి, మద్యపాన నిషేదంపై మాటతప్పి విషపూరిత మద్యాన్ని అమ్మకాలుచేసి ప్రజల ఆరోగ్యాలకు వెను న్నపోటుపొడిచి, మెగా డిఎస్సీ హామీపై యువతకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి చరిత్ర చెప్పుకుంటూపోతే గంటల వ్యవధి పడుతుందని విమర్శించారు.

## విపత్తుల నిర్వహణలో అత్యంత కచ్చితమైన సమాచారం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్రో సహకారంతో ఆర్టీజీఎస్ అవేర్ ప్లాట్‌ఫాంను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించుకోవడంతో పాటు వ్యవసాయ వాతావరణ, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర 42 కు పైగా అప్లికేషన్లలో ఇస్రోతో కలిసి పనిచేయనుంది. దీనిలో భాగంగా షార్ ఆర్టీజీఎస్ మధ్య సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది. షార్ డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ ఈఈఓ ప్రఖర్ జైన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు .

## మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌లు వీర నారీ మణులు

### సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ వి. వెంకటరెడ్డి

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో దేశ రక్షణలో సైనిక కల్నల్ చనిపోవటం స్ఫూర్తిగా తీసుకొని వారి కుటుంబాలకు ఆదరణ కల్పించేందుకు వీర రత్న ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో వీర నారీ మణులను చైతన్యవంతులను చేసే అవగాహన కార్యక్రమాన్ని కర్ణాటకకు చెందిన వీర రత్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గ్రాండ్ మినర్వ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి వీర నారీ మణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలే వీర నారీ మణులు అని వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు మేమున్నామని ఆదరణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు కావాల్సి న వనరులను అందించి, వారి కుటుంబాల్లోని వీర నారీ మణులను మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్ది, వారి కుటుంబాలకు ఆసరాగా నిలచేందుకు వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్ లోను వారి సేవలను విస్తరించే విధంగా వీర నారీ మణులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

# మిస్ ఇంగ్లండ్ ఆరోపణల్లో వాస్తవం లేదు



## మిస్ వరల్డ్ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చు రూ.10 కోట్లే

### మిగతా రూ. 21 కోట్లు స్పాన్సరర్ల ద్వారా వచ్చాయి

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ. 31 కోట్ల ఖర్చు అయిందని, వీటి ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని, మిస్‌వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వవిజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని, ఆ వేడుకల నిర్వ హణ, ఆతిథ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండపడ్డారు. ఈ రూ.31 కోట్లలో, స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.10 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో రూ.12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయని వివరిం చారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచా రం చేశారని, గొప్పగా కార్య క్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలా? రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలి.. అని మంత్రి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని తెలిపారు.ఇంత పెద్ద ఈవెంట్‌ను తక్కువ ఖర్చుతో ఘనంగా నిర్వహిం చామన్నారు. సొంత పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేశారని,అందగత్తెల కాళ్ల కడిగారని విష ప్రచారం చేశారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని, చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి లక్ష రూపా యాలు ఖర్చు చేశారనేది అవాస్తమని, ఒక్కో ప్లేట్‌కు అయిన ఖర్చు రూ. 8,200 మాత్రమేనని స్పష్టం చేశారు. తన పట్ల మిస్‌బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ అభూతక కల్పనలేనని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్‌ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే.. మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆతిథ్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్‌ను మరువ.. అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రిగుర్తు చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మిస్‌వరల్డ్ పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతంగా నిర్వహించడాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతు న్నాయన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు అనవసర విషయాలను లేవనెత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం అసత్యాలను ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ హన్మంతు జండగే, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## ప్లాస్టిక్‌రహిత స్టేట్‌గా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్‌గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని ఆమె సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీపీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 80 శాతం మంది హాజరు

### 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మంగళవారం నుంచి ప్రారంభమైన 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 80.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 13 వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరిగాయి. మొదటి రోజైన మంగళవారం ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. పరీక్షకి 8,473 మంది హాజరు కావల్సి ఉండగా.. వారిలో 6,852 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 80.87 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రంలో 42832 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో బాలురు 26,286 మంది.. బాలికలు 16,546 మంది ఉన్నారు. పరీక్షల నిర్వ హణ కోసం రాష్ట్రంలోని 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేడు, రేపు మేథోమథనం సదస్సు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో మేథోమథనం సదస్సు నిర్వహించ నున్నట్లు నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదస్సు రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాంగణంలో జరుగు తుందని, అంగన్‌వాడీలు, స్కీములు, మహిళాశిశు సంక్షేమ పథకాలు కార్యక్రమాలు, నూతన విధానాలపై రెండు రోజులపాటు విస్తృతంగా చర్చించనున్నట్లు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీస్‌లను ప్రజెంట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో అమలు చేసే కార్యాచరణ, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, దివ్యాంగుల సంక్షేమంపై ఈ సదస్సుల్లో చర్చ జరుగుతుందన్నారు. ఈ సదస్సులో జిల్లా సంక్షేమ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చిన్నారెడ్డి, దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 221

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 3, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 221 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 42 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 19 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 15దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి 01 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 56 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.హైదరాబాద్‌లో సైనిక్ స్కూలు ఏర్పాటుకు చొరవ చూపాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఎనిమిదేళ్లుగా బదలీలు లేకుండా పోయిన తమకు ఇతర స్థానాలకు బదలీలు చేపట్టాలని కోరుతూ ఆబ్కారీ శాఖ హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు దరఖాస్తు అందజేశారు. అందుకు తగిన చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, దివ్య వారికి తెలియజేసారు. సీఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## పెద్దగోప్లారంలో దంపతులు బలవన్మరణం

**మునిపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో భార్యభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మునిపల్లి మండలం పెద్దగోప్లారంలో జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బేగరి రమేష్ (40)కు 14 యేళ్ల క్రితం బిలాల్‌పూర్‌కు చెందిన అనిత(30)తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. మార్చి నెలలో భార్యభర్తల మధ్య గొడవ జరగటంతో అనిత పుట్టింటికి వెళ్లింది. కాగా కొద్దిరోజుల క్రితం రమేష్ గ్రామ పెద్దల సహాయంతో భార్యను స్వగ్రామానికి తీసుకువచ్చాడు. అయినప్పటికీ వారు తరుచూ గొడవ పడుతుండేవారని గ్రామస్థులు తెలిపారు. సోమవారం రాత్రి వారిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదుగాని మంగళ వారం ఉదయం తల్లిదండ్రులు ఉరేసుకుని మృతి చెందడం చూసి వారి పిల్లలు రోదిస్తూ గ్రామస్థులకు తెలిపారు. ఘటనా స్థలాన్ని సిఐ వెంకటేష్, ఎస్సై రాజేష్‌నాయక్ సందర్శించారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. తమ తల్లిదండ్రులు మృతి చెందడంతో వారి పిల్లల రోదనలు పలువురిని కంటతడిపెట్టించాయి. ఆడపిల్లలు అర్చన(13), రాధిక(8), కుమారుడు శ్రీనాథ్(5) తమ తల్లిదండ్రులు విగతజీవులుగా మారడంతో బిక్క చూపులు చూడటం అక్కడున్న వారి కలిచివేసింది. కాగా రముష్, అనిత మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష వారి పిల్లలకు రూ.లు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## జాతీయ విద్యావిధానం అమలులో అగ్రగామిగా జెఎన్‌టియు




### కొత్త కోర్సులతో ఉన్నత ప్రమాణాలు

### వర్సిటీ స్నాతకోత్సవ సభలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జూన్ 3, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయం నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదనీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కొనియాడారు. కూకట్‌ల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ 13వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్, విశ్వ విద్యాలయ చాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాప కులు, అధికా రులు, సిబ్బంది అందరినీ అభినందిస్తూ, యూని వర్సిటీ సగటు శతాబ్దం (50 ఏళ్ళు) పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 91,840 డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయనీ వీటిలో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డాక్టరేట్ ప్రోగ్రాములు ఉన్నాయన్నా రు. పతక విజేతలకు అభినందనలు తెలుపు తూ, ఈ విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, కుటుంబ సభ్యుల మద్దతు అమోఘ మని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి) అమలులో విశ్వవిద్యా లయం అగ్రగామిగా నిలుస్తున్నదని, నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదని గవర్నర్ కొనియా డారు. ఈ సందర్భంగా 498 కోట్ల రూపాయల పరిశోధన నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి పొందినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణలో భాగంగా 25 దేశాల నుండి 237 విదేశీ విద్యార్థులు జేఎన్టీయూహెచ్ లో చేరడం విశ్వవిద్యాలయ వైవిధ్యాన్ని గ్లోబల్ గుర్తింపును చాటుతోందని వివరించారు. జ్ఞానాన్ని సంపాదించడమే కాదు, దాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడమే నిజమైన విద్య అని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో విద్యార్థులు సృజనాత్మకత, నైతికత మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. స్వావలంబన భారత్ దిశగా యువత ముందుండి నడిపించాలన్నారు. చివరగా, శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు సమాజసేవలలో విశ్వవిద్యా లయం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షి స్తూ, అన్ని విభాగాల కృషిని అభినందించారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులు జూలై 31 తర్వాత అమలు చేయాలి

### ప్రభుత్వానికి టిపియుఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుస్) డిమాండ్ చేసింది. అలాగే వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను జులై 31 తరువాతనే అమలు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై విద్యా శాఖ కార్యదర్శి, పాఠశాల విద్య డైరక్టర్‌ని మంగళవారం కలిసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల గ్రేడ్-2 పదోన్నతులతోపాటు, స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) ఎస్జీటీల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. పదవి విరమణ ద్వారా చాలా ఖాళీలు ఏర్పడ్డాయని వాటిని కూడా వెంటనే భర్తీ చేస్తేనే.. విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వర్క్ అడ్జస్‌మెంట్ ఉత్తర్వులు జులై 31 తరువాత అమలు చేయాలని, అప్పటివరకు పాఠశాలలో అడ్మిషన్లు కొనసాగుతాయి కాబట్టి ప్రస్తుతం ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని కోరారు. సీనియర్, జూనియర్ విషయంలో నిర్ణయ అధికారం సీనియర్లకు ఇవ్వాలని, ప్రతి పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయాలని, సాంఘిక శాస్త్రంలో పోస్టుల కేటాయింపులో 340 మంది విద్యార్థులకు ఒక పోస్టును కేటాయించడం సరైనది కాదన్నారు. అలాగే 221 మంది కంటే ఎక్కువ విద్యార్థులుంటే రెండవ పోస్ట్ కేటాయించాలని వారు కోరారు. వివిధ కారణాల చేత పరస్పర బదిలీలలో అవకాశము లభించని వారికి మరొక మరో అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకోవాలి

### 140 బిసి గురుకుల స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత శుభపరిణామం

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. గత మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి మంగళవారం వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. బేగంపేటలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు.

విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను అధ్యాపకులను సైతం మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు పాల్గొ న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినం దనలు, శుభాకాంక్షలు తెలిపారు. 593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని, 590 మార్కులు తెచ్చుకున్న శివాని, 580కి పైగా మార్కులు తెచ్చుకున్న 31 మంది, 570పైన మార్కులు తెచ్చుకున్న 216 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రానికి పేరు తెచ్చారని అన్నారు. బిసి గురుకుల పాఠశాలలు, హాస్టల్స్‌లో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 17 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తే వారిలో 570కి పైగా మార్కులు వచ్చిన వారు వందల్లో ఉన్నారని అన్నారు. 147 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని.. మిగిలిన స్కూల్‌లో ఎందుకు తక్కువ వచ్చిందని రివ్యూ చేసుకోవాలన్నారు.పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో భవిష్యత్‌లో మంచి లక్ష్యాలను నిర్ణయించుకోవాలన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తుకి మీరు మార్గదర్శకులుగా కావాలన్నారు.

593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని, 590 మార్కులు తెచ్చుకున్న శివానిలకు ఇతర విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు చెప్పారు. జ్యోతి బాపులే సినిమాను అన్ని గురుకులాల్లో చూపెడ తామని.. తల్లిదంత్రులకు కూడా చూపెడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## వర్షాకాలంలో కూడా పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

### గనుల్లో నష్టాలు తగ్గించేందుకు నిపుణుల బృందం

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఈ వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి ఏమాత్రం కుంటుబడకుండా పూర్తి స్థాయిలో జరిగేలా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ సూచించారు. గనుల్లో వర్షపు నీటిని తోడి బయటకు పోయడానికి తగినన్ని పంపులు సంసిద్ధంగా ఉంచుకోవాలని అన్ని ఏరియాల జిఎంలకు విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాదికి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలంటే వర్షాకాలంలో కూడా నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలన్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు రోజుకు కనీసం 2.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.45 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఏరియాల వారీగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలు బాగా పెంచాలన్నారు. నాణ్యతలేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని కాబట్టి కిందిస్థాయి నుంచి పై అధికారుల వరకు నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిరక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. తగినన్ని యంత్రాలను పనిలో పెట్టి లక్ష్యాల మేర రోజు వారీగా ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచిం చారు. భూగర్భగనుల్లో నష్టాలను తగ్గించడం కోసం నిపుణుల బృందంతో త్వరలో పరిశీలన జరపనున్నట్లు తెలిపారు. శాంతిఖని, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఈ బృందం ముందుగా పరిశీలన జరుపుతుందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఇడి యస్.డి.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రిలో కలుషిత ఆహారం

### ఒకరు మృతి.. పలువురికి అస్వస్థత

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 3, ప్రభాతవార్త:** ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక చికిత్సాలయంలో కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు 30మందికి పైగా అస్వస్తతకు గురి కాగా ఒకరు మృతి చెందారు. ఆసుపత్రిలో కలుషిత ఆహారమా లేక కలుషిత నీరు త్రాగడం వల్ల ఇలా జరిగిందా అనే అంశంలో ఆసుపత్రి అధికారులు అన్ని కోణాలలో విచారణ జరుపుతున్నారు. ఇందుకు సంబందించిన వారు తీసుకున్న నీరు మలం నమూనాలను పరిక్షల కోసం పంపారు. ఆసుపత్రిలో సోమవారం ఆహారంతో పాటు ప్రత్యేకమైన పరమాన్నం వండి వివిధ వార్డుల్లో రోగులకు ఇచ్చారు. మధ్యాహ్నం పరమాన్నంతో పాటు సాదారణ అన్నం, గుడ్లు, అరటిపల్లు రోగులకు అందించారు. అయితే సాయంత్రానికి డిసి వార్డు, కోర్టు వార్డుల్లో కొందరు రోగులకు స్వల్పంగా వాంతులు కావడం తీవ్రంగా విరోచనాలు అయ్యాయి. కొందరు బాధితులు అనేక సార్లు విరోచనాలకు వెళ్ళారు. దీనితో అప్రమత్తమైన ఆసుపత్రి వైద్యులు బాధితులందికి చికిత్స అందించారు. ఇదే ఆహారం తీసుకున్న సిసి వార్డులోని కరణ్(35) అనే బాధితుడు తీవ్ర అస్వస్థతకు గురిఅవడంతో పాటు కొద్ది పాటి జ్వరం రావడంతో పాటు మంగళవారం ఉదయం మృతి చెందాడు. రోగి మృతి చెందడంతో ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అనితా రాయిరాల ఇతర వైద్యాధికారులు వెంటనే హుటాహుటీన ఆసుపత్రిలోని వార్డులు వంటగదికి వెళ్ళి ఆహారాలను పరిశీలించారు. అదేవిధంగా ఆయా వార్డుల్లోని సిబ్బందితో, రోగులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల మలాన్ని పరిక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలోని మైక్రో బయాలజీ విభాగానికి పంపించారు. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులు త్రాగే నీటి నమూనాలు కూడా పరిక్షల నిమిత్తం నారాయణ గూడలోని ఐపిఎంకు పంపించారు. మృతి చెందిన రోగి కరణ్ 2023లో భూపాలపల్లి పోలీసులు న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రికి తరలించారు. ఎంతో కాలంగా మానసిక సమస్యలతో బాధ పడుతుండటంతో రోగిని ఆసుపత్రిలో చేర్చిన వైద్యులు చికిత్సను అందించారు. అతనికి సబందితులు ఎవరు లేకపోవడంతో పోలలీసులు కూడా ఆరోగిని తిరిగి తీసుకుపోకుండా ఆసుపత్రిలోనే ఉంచారు. ప్రస్తుతం బాధితుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## జన్‌ధన్‌లో బోగస్ ఖాతాలు

### రాష్ట్రంలో 21.25 లక్షల ఖాతాలకు ఆధార్ నో

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జన్ ధన్ పథకానికి వివిధ బ్యాంకులు మోకాలడ్డుతున్నాయి. బోగస్ ఖాతాలకు అడ్డుకట్ట వేయడానికి కేంద్రం ప్రతీ బ్యాంకు జన్ ధన్ ఖాతాకు ఖాతాదారుడి ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని మాత్రం కొన్ని బ్యాంకులు పట్టించుకోవడం లేదు.

సంక్షేమ పథకాల సొమ్మును జన్ ధన్ ఖాతాలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానంలో కేంద్రం జమ చేస్తోంది. అయితే తెలంగాణలో 21,24,728 జన్ ధన్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో బోగస్ ఖాతాలను గుర్తించడం సాధ్యం కావడం లేదు. ఖాతాదారులకు ఇతర బ్యాంకుల్లో ఉన్న అకౌంట్లను గుర్తించడం సైతం కష్టంగా మారుతుంది. అందుకే వెంటనే అనుసంధానం పూర్తి చేయాలని గత ఏడాది రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం ఆదేశించింది.

అయినప్పటికీ ప్రధాన బ్యాంకుల్లో దాదాపు సగం మేర ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం గమనార్హం. ఈ విధంగానే ఆదిలాబాద్ జిల్లాలో 5.82 లక్షల మంది పేదలకు జన్ ధన్ ఖాతాలుంటే వీటిలో 1.33 లక్షల ఖాతాలకు, హైదరాబాద్‌లో 12.47 లక్షల జన్ ధన్ ఖాతాలకు 1.60 లక్షల ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాలేదు. దీంతో ఈ ఖాతాల్లో ఎన్ని బోగస్ ఉన్నాయనేది గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## బియ్యం ఉత్పత్తిలో రాష్ట్రం నంబర్ వన్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** ధాన్యం దిగుబడిలో తెలంగాణ అద్భుత ప్రగతిని సాధించింది. 2024-25లో దేశంలోనే అత్యధికంగా బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర అర్థ, గణాంక శాఖ తెలిపింది. కేవలం బియ్యం ఒకటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడులు సైతం పెరిగినట్లు వివరించింది. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ కూడా తెలంగాణ తర్వాతే నిలిచింది. తెలంగాణ తర్వాత వరుసగా ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ ఉన్నాయి. రాష్ట్రంలో 2024-25లో 183.57 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేసింది. 2023-24లో అది 168.75లక్షల టన్నులు మాత్రమే. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయని తాజాగా విడుదల చేసిన అంచనాల్లో వెల్లడించింది. బియ్యం ఒక్కటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడి సైతం అంతకు ముందుతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు వివరించింది. తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరి పంట వేయడంతో దిగుబడులు వెల్లువెత్తాయి. గత ఏడాది ఖరీఫ్, యాసంగిలో కలిపి మొత్తం 275లక్షల టన్నులకు పైగా ధాన్యం ఉత్పత్తి వచ్చింది. దీని నుంచి 183 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్లు నివేదిక తెలిపింది. అలాగే గత ఏడాది మొత్తం 224లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండినట్లు కేంద్రం ప్రకటించింది. తృణ, చిరుధాన్యాలు కలిపి తెలంగాణలో 37.19లక్షల టన్నులు, కందులు 1.99లక్షల టన్నులు, శనగ 1.10లక్షల టన్నులు, మినుములు 43,570 టన్నులు, పెసలు 24,170టన్నులు, నూనె గింజలు 5.50లక్షల టన్నులు పండినట్లు అర్థ, గణాంక శాఖ వెల్లడించింది.

# ‘షష్టిపూర్తి విజయోత్సవం

నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్,అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ మీద రూపేశ్ నిర్మించిన చిత్రం షష్టిపూర్తి. పవన్ ప్రభ దర్శక త్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి మంచి ఆదరణ లభి స్తోంది. థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండ టంతో కల్చరల్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, షష్టిపూర్తి అనేది కల్చరల్ బ్లాక్ బస్టర్ కాదు.. కల్ట్ బ్లాక్ బస్టర్. పెళ్లి పుస్తకం నుంచి షష్టిపూర్తి వరకు ఏ నటుడికి దక్కని సినిమా జర్నీ నాకు దక్కింది. మీడియా, ఆడి యెన్స్ వల్లే మా షష్టిపూర్తి చిత్రం ఈ స్థాయి వరకు వచ్చింది. థియేటర్లో అందరూ చూసి ఏడ్చేస్తున్నారంటేనే మేం సక్సెస్ అయినట్టు. లేడీస్ టైలర్‌లో నేను చాలా అల్లరి చేశాను. ఆ నలుగురు చూసి నన్ను రఘురాం అని అన్నారు. అదే పాత్ర తాలుకా గొప్పదనం. మన కంటే మన పాత్రలే గుర్తుంటాయి అన్న ఎన్టీ రామారావు గారు చెబుతుంటారు. పవన్ ప్రభ నా మీద కథ రాసుకున్నారు. లేడీస్ టైలర్ తరువాత అర్చనను మళ్లీ ఇంత వరకు చూడలేదు. మాతో ఇలాంటి ఓ గొప్ప కథను, సినిమాను పవన్ ప్రభ చెప్పారు. కొడుకు కథ చెబుతూనే తల్లిదండ్రుల గురించి అద్భుతంగా చూపిం చారు. పవన్ కుమార్ అనే పేరుని అమ్మ చనిపోయాక ఆ పేరుని మార్చుకుని పవన్ ప్రభ అని పేరుగా పెట్టుకున్నారు. అమ్మ మీద అంత ప్రేమ ఉంది కాబట్టే ఇంత మంచి కథను రాసుకున్నారు.. అదే ఇప్పుడు కల్ట్ సినిమా గా మారింది. నాకు షష్టిపూర్తి చేసి తల్లిదండ్రుల్ని ఎలా చూసు కోవాలి.. ఎంతలా గౌరవించాలో, ప్రేమించాలో చూపించారు. ఇలాంటి చిత్రాలెన్నో ఇంకారావాలి. విజయ వాహినీ, ఏవీఎం స్టూడియో వంటి ఎన్నో గొప్ప ప్రొడక్షన్ కంపెనీల్లో పని చేసిన అనుభవంతో నిర్మాతగా రూపేశ్ గొప్ప స్థాయికి వెళ్తాడని చెబుతున్నాను. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు అని అన్నారు. హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ, షష్టిపూర్తిని ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్, మీడియాకు థాంక్స్. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే మంచి ఫీలింగ్ వస్తుంది.



# ‘బద్మాషులు’ ప్రిరిలీజ్ ఈవెంట్

శంకర్ చేగూరి దర్శకత్వంలో బి బాలకృష్ణ, రమా శంకర్ నిర్మించిన తాజా చిత్రం బద్మాషులు. ఈ చిత్రం జూన్ 6న రిలీజ్ అవుతున్న సంద ర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకులు తరుణ్ భాస్కర్, మాలిక్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చరణ్ అర్జున్ మాట్లాడుతూ, మహేష్ చింతలకి అవకాశం వచ్చినట్లే చిత్ర పరిశ్రమంలో ప్రతి ఒక్కరికి ఒక రోజు వస్తుంది. ఒక శుక్రవారం రోజు ప్రతి ఒక్కరు స్టార్లు అయ్యే అవకాశం ఉంటుంది. కాకపోతే దానికి కాస్త టైం పడుతుంది. బద్మాషులు చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ స్టార్లు కావాలని ఆశిస్తున్నా అని అన్నారు. ఈ చిత్ర ప్రిరిలీజ్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, చాలామంది కామెడీని చాలా తేలిగ్గా తీసిపారేస్తుం టారు. కానీ ఆ కామెడీ సన్నివేశాలు వెనుక ఎంత కష్టం, నిజాయితీ దాగుందనేది చూసే వాళ్లకి అర్థం కాదు. చాలా టెన్షన్ పడుతూ రాత్రి వేళల్లో ఆ సన్నివేశాలు రాసాను. మన టాలెంట్‌తో నిజా యితీగా ప్రయత్నిస్తే మన కష్టానికి వడ్డీతో సహా ప్రతిఫలం దక్కుతుంది. మానాన్నకి కోపం వచ్చి నప్పుడు నన్ను కామన్‌గా తిట్టే పదం బద్మాష్. బద్మాషులు చిత్రం మంచి విజయం సాధించాలి. ఆరవ తేదీ ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూడండి అని తరుణ్ భాస్కర్ అన్నారు. డైరెక్టర్ మాలిక్ రామ్ మాట్లాడుతూ, టిల్లు స్క్వేర్ రాకముందు డిజె టిల్లు అనేది చిన్న చిత్రం. ఈ నగరానికి ఏమైంది చిత్రానికి ముందు పెళ్లి చూపులు అనేది ఒక స్మాల్ బడ్జెట్ మూవీ. ఈ రోజున విజయం



సాధించే చిన్నబడ్జెట్ చిత్రాలే రేపు పెద్దబడ్జెట్ చిత్రాలకు నాంది పలుకుతాయి అన్నారు. బద్మాషులు చిత్ర డైరెక్టర్ శంకర్ చేకూరి మాట్లాడుతూ, తరుణ్ భాస్కర్ అన్న ఈ చెత్త ప్రిరిలీజ్‌కి వచ్చి బద్మాష్ లో చిత్రాన్ని మరోస్థాయికి పెంచారు. అం దుకు ఆయనకు కృతజ్ఞతలు. బద్మా షులు మూవీ రెండు గంటల పాటు ఫన్ రైడ్‌గా సాగుతుంది.

# 16న ‘రాజా సాబ్’ టీజర్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ రాజా సాబ్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 16న ఉదయం 10.52 నిమిషాలకు రాజా సాబ్ టీజర్ విడుదల చేయబోతున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్‌తో రెబెల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్ డబ్బులతో నిండి ఉన్న గదిలో ఫెరోషియస్‌గా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది. మరోవైపు రాజా సాబ్ రిలీజ్ డేట్, టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రాజా సాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరి యన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. నటీనటులు- ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, తదితరులు. టెక్నికల్ టీమ్-ఎడిటింగ్- కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ-కార్తీక్ పళని, మ్యూజిక్- తమన్, ఫైట్ మాస్టర్- రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, ప్రొడక్షన్ డిజైనర్- రాజీవన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ కేఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- టీజీ కృతి ప్రసాద్, పీఆర్ఓ- జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్.







# ‘కుబేర’ ఆడియో లాంచ్

ధనుష్, నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు తమిళ ద్విభాషా చిత్రం కుబేర ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారం దరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు. హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ, మీ ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఐ లవ్ యూ టూ. తన సినిమా వరల్డ్ లోకి నన్ను తీసుకొచ్చినందుకు శేఖర్ కమ్ముల గారికి కృతజ్ఞతలు. కుబేర నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్. ధనుష్‌తో మళ్ళీ కలిసి పనిచేయాలని వుంది. ఈసారి పూర్తి స్థాయి రొమాంటిక్



చిత్రం చేయాలని వుంది అన్నారు. దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు, పోయిరా మామా, ట్రాన్స్ ఆఫ్ కుబేరా పట్ల అభిమానులకు చూపిన ప్రేమకు కృతజ్ఞతలు. కుట్టి నుండి వెంగై వరకు, ఇప్పుడు కుబేరా వరకు ధనుష్‌తో తన సంగీత ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మరొక విజయవంతమైన సహకారం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాతలు పుష్కర్ రామ్మోహన్, సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. ధనుష్ అద్భుతమైన వ్యక్తి. నాగార్జున ఇండియా మన్మధుడు. ఇలా అద్భుతమైన తారా గణం కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా మా టీం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సినిమా జూన్ 20న చాలా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాము అన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ అద్భుతమైన వ్యక్తి, నటుడు, దర్శకుడు, నిర్మాత, గాయకుడు, గీత రచయిత, అరుదైన ఆల్‌రౌండర్. కుబేరా ఒక అద్భుతమైన చిత్రం. ధనుష్, నాగార్జున పెర్ఫా ర్మెన్స్ మెస్మరైజింగ్‌గా వుంటుంది. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్. ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్ పీరియన్స్ వుంటుంది. మూవీ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అడయార్‌లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశా లలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్స రాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. కుబేర ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది.

# ‘చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి’ టైటిల్ గ్లింప్స్

ఎమ్3 మీడియా పతా కంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణీ కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్‌గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం ఇది. అయితే ఈ చిత్రం చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి అనే టైటిల్ గ్లింప్స్‌ను ప్రేక్షకుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ, నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని మేము లిమి టెడ్ బడ్జెట్‌తో ప్రారంభించాము. కానీ మా హీరో హీరోయిన్ కి ఉన్న పాపులారిటీ వల్ల మా చిత్రానికి క్రేజ్ పెరిగింది. అందరికి సుపరిచితం అయినా నటి నటులు రాశి గారు, వినోద్ కుమార్, సురేఖ వాణి, రాజా రవీంద్ర ఇలా చాలా మంది పాపులర్ నటీనటులతో ఈ చిత్రాన్ని నిర్మించాము. షూటింగ్ అంత పూర్తయింది, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయ్యాయి. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే మంచి టైటిల్‌తో త్వరలో మీ ముందుకు వస్తాము అని తెలిపారు. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ, సినిమా స్టార్టింగ్ టైంలో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చిం ది. మా డైరెక్టర్‌కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైంలో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకు న్నారు. టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి అని తెలిపారు. నటి సురేఖ వాణి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి అని కోరుకున్నారు. హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమాకి ఇంత మంచి టైటిల్‌లో వస్తు న్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీ లో మహేంద్ర లాంటి మంచి ప్రొడ్యూసర్‌ని నేను ఎక్కడ చూడలేదు. సినిమాని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవు తుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమాతో రావాలని అనుకున్నా ను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి మంచి సినిమా. మంచి ప్లానింగ్‌తో ఈ సినిమాచేసాము. ప్రేక్షకులందరికీ నచ్చుతుందన్నారు.



# జులై 11న ‘ఘాటి’ విడుదల

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ఘాటి గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్ లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మి స్తారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమో షన్స్‌ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. ఘాటి అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ వేదం తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.



తారాగణం: అనుష్క శెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, నిర్మాతలు: రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి, బ్యానర్: ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: మనోజ్ రెడ్డి కాటసాని
ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి
సంగీతం: నాగవెల్లి విద్యా సాగర్
డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా
కథ: చింతకింది శ్రీనివాసరావు
ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ క్రిషన్, పీఆర్వో: వంశీ శేఖర్.

# ‘చెన్నై లవ్ స్టోరీ’ టైటిల్ రెడీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా కలర్ ఫోటో, బేబి వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీకి చెన్నై లవ్ స్టోరీ టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువు తుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్‌లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్‌లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్ ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లా డుకున్న సంభా షణ ఆసక్తికరం గా, ఆలోచింప జేసేలా సాగింది. తొలి ప్రేమకు మరణం లేదు అనే బేబి సినిమాలోని ఫేమస్ డైలాగ్ ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ తొలి ప్రేమం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలవుతుంది.. అని సమాధానంచెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్ట్‌ను ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్ కు తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే.. అంటూ మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.



నటీనటులు-కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, తదితరులు.
టెక్నికల్ టీమ్- కాస్ట్యూమ్ డిజైనర్-దేవి పర్చూరి ఆర్ట్-భాస్కర్ ముదావత్, ఎడిటర్-సంతోష్ నాయుడు డీవోపీ- విశ్వాస్ డేనియల్, లిరిక్స్- అనంత్ శ్రీరామ్ మ్యూజిక్ డైరెక్టర్- మణిశర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విశాల దాట్ల, లైన్ ప్రొడ్యూసర్: శ్యామ్ ప్రసాద్ మేక, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, మార్కెటింగ్ హౌస్ ఫుల్, కో ప్రొడ్యూసర్: ధీరజ్ మొగిలినేని, ఇన్వెస్టర్స్: రమేష్ పెద్దింటి, శేఖర్ బాలబొమ్మ
స్టోరీ: సాయి రాజేశ్
నిర్మాతలు: సాయి రాజేశ్, ఎస్ కేఎన్.

# ‘అపాయవీడి హెచ్చరిక’ తెలుగులో ‘డేంజర్ బాయ్స్’

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన అపాయవీడి హెచ్చరిక చిత్రం డేంజర్ బాయ్స్ పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూ గించేందుకు సన్నద్ధ మవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సంద ర్భంగా ఈ చిత్రం ప్రిరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ డేంజర్ బాయ్స్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా, టీజర్‌ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయి వెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్‌ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరిం చారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం. దండుపాళ్యం, కేజీఎఫ్ కాంతారా చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో మంజమల్ బాయ్స్ అవుతుందనిపిస్తోం దని వారు తెలిపారు. యశ్విని క్రియేషన్స్ గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హాసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ముఖ్య తారాగణంగా కన్నడలో విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌కి సంగీత దర్శకుడు ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం. సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ డేంజర్ బాయ్స్ చిత్ర సంచలన విజయంలో సముచిత పాత్ర పోషించాయి. ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు శ్రీరంగం సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో కన్నడ కంటే పెద్ద విజయాన్ని అందుకోవడం ఖాయమని పేర్కొన్నారు.



# మేని ఛాయకు పంచదార!



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.

మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....**

సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా



ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..**

చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

**వృద్ధాప్య ఛాయలు రానీయకుండా...**

చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం. వంటి లక్షణాలు ద్వారానే వయసు పైబుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించ కుండా చేస్తుంది. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్మరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...**

చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. □

# తల్లుల ప్రోత్సాహంతో దేశ రక్షణలో..

బిడ్డకు ఏ చిన్న దెబ్బ తగిలినా తల్లడిల్లిపోతుంది తల్లి హృదయం. అందుకే వాళ్లు పెరిగి పెద్దైనా, ప్రయోజకులైనా వాళ్లనో కంట కనిపెట్టుకొని ఉంటుంది. అలాంటిది తమ బిడ్డల్ని దేశ రక్షణ కోసం పంపించడమంటే ఎంతో ధైర్యం కావాలి. అలాంటి ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలుస్తున్నారీ అమ్మలు. తమ కూతుళ్లు, కొడుకుల్ని అత్యంత సాహసోపేతమైన రక్షణ రంగంలో ప్రోత్సహించి ఆదర్శంగా నిలిచారు. వీళ్లలో కొందరు అమ్మల అడుగుజాడల్లో నడుస్తూ త్రివిధ దళాల్లో అడుగుపెడితే.. మరికొందరు తమ తల్లుల ప్రోత్సాహంతో దేశ రక్షణలో భాగమయ్యారు. అలాంటిబ్రేవ్ మదర్స్ గురించి తెలుసుకుందాం..

**ముగ్గురినీ యుద్ధభూమికి పంపి..! ..**

త్రివిధ దళాల్లో చేరడమంటే ప్రాణాల్ని పణంగా పెట్టడమే! ఇలాంటి వృత్తిలోకి ఇంట్లో నుంచి ఒకరిని పంపడమే గొప్ప విషయం అనుకుంటే.. తన ముగ్గురు కొడుకుల్నీ భారత ఆర్మీలోకి పంపిన



మాతృమూర్తి జమునదేవి. ఉత్తరాఖండ్ లోని కరౌలీ అనే చిన్న గ్రామం ఆమెది. సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయడం చిన్నతనం నుంచే కలలు కనే తన కొడుకుల ఆసక్తిని గుర్తించిందామె. వారిని ఆ దిశగా ప్రోత్సహించడమే కాదు.. దేశ సేవలోని గొప్పతనాన్ని వారికి పాఠాలుగా చెబుతూ వారిని మెరికల్లా తయారుచేసింది.. ఇలా తన దేశభక్తిని చాటుకున్న ఆమె కొడుకులు ఆ రాష్ట్రంలోని ఆయా రెజిమెంట్లలో సైనికులుగా విధులు నిర్వహిస్తున్నారు. 'వీళ్లు నా ఆణిముత్యాలు.. తమ జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. వీళ్లు కేవలం నా కొడుకులే కాదు...మాత ముద్దుబిడ్డలు కూడా!

**తల్లీ కొడుకులు ఒకే చోట..**

తల్లీకొడుకులు/తల్లీకూతుళ్లు త్రివిధ దళాల్లో చేరడమే అరుదనుకుంటే.. ఒకే చోట ట్రైనింగ్ పూర్తిచేసుకొని అక్కడే బాధ్యతలు స్వీకరించడం మనమెప్పుడూ చూస్తుండడం. అయితే మాజీ మేజర్ స్మితాచతుర్వేది, ఆమె కొడుకు లెఫ్టినెంట్ రజత్ రంజన్ కిరణ్ విషయంలో ఇది సాకారమైంది.. స్మిత 1995లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసి సైన్యంలో చేరారు. కొన్నేళ్ల క్రితం మేజర్‌గా పదవీ విరమణ చేశారు. ఆమెనే స్ఫూర్తిగా తీసుకున్న ఆమె



కొడుకు రజత్ కూడా.. భారత సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని సంకల్పించాడు. ఈ మక్కువతోనే దీనికి సంబంధించిన పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. 2022లో చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలోనే రజత్ కూడా శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరాడు. ఇలా 27 ఏళ్ల ఒకే వ్యవధిలో తల్లీ కొడుకులు ఒకే చోట, ఒకే తరహాలో శిక్షణ పూర్తిచేసుకొని బాధ్యతలు స్వీకరించడం..దీనికి సంబంధించి రక్షణ శాఖ ట్వీట్ చేయడంతో అప్పట్లో ఈ తల్లీకొడుకులు వార్తల్లో నిలిచారు. తన స్ఫూర్తితో తన కొడుకు కూడా ఆర్మీలోకి రావడం, దేశసేవలో సంతోషంగా ఉందంటూ మురిసిపోతున్నారు మాజీ మేజర్ స్మిత.

**భర్తపోయినా కొడుకుని పంపి !** సాధారణంగా ఇంట్లో కుటుంబ సభ్యులైనా సైన్యంలో చేరి మరణిస్తే.. మరో వ్యక్తిని సైన్యంలోకి పంపే ధైర్యం చేయరు. కానీ రాజస్థాన్‌లోని కోటాకు చెందిన బబితాశర్మ ఈ ధైర్యం చేశారు. ఆమె భర్త సుభాష్‌శర్మ ఆర్మీలో సేవలందించారు. 1996లో బీఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌గా విధులు నిర్వర్తించే సమయంలో వీరమరణ పొందారాయన. అప్పుడు వీళ్ల బాబు క్షితిజ్ శర్మ వయసు తొమ్మిది నెలలు. అయితే తన భర్త పోయినా బబిత అధైర్యపడలేదు. తన కొడుకును పెంచి పెద్ద



చేసింది. ఉన్నత చదువు చెప్పించింది. అతడినీ సైన్యంలో పంపించాలను కున్న బబిత.. ఆ దిశగానే అతడిని తయారు చేసింది. 2014లో నిర్వహించిన ఎన్డీఏ పరీక్షలో ఆలిండియా 13వ ర్యాంకు క్షి తిజ్.. 2017లో ఆర్మీలో లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరాడు. నా భర్త దేశసేవలో వీరమరణం పొందాడు.. అంటే తను అమరుడయ్యాడు. అందుకే నన్ను నేను వితంతువుగా ఎప్పుడూ భావించలేదు. దేశసేవలో తరించాలనుకున్న నాభర్త సజీవంగా ఉంచాలన్న ఉద్దేశంతో నా కొడుకును ఆర్మీలోకి పంపాలనుకున్నా. నా ఆశయాన్నీ నిజం చేసిన తనలోనే నా భర్తను చూస్తున్నా.. అంటూ ఎమోషనలయ్యారు బబిత.



**పాలమ్మి కూతురిని ప్రోత్సహించి ! ..**

నాలుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయిని పెంచి పోషించాలంటే. అదీ భర్త అండ లేకుండా ఏం కష్టమో మాటల్లో చెప్పలేం. హిమాచల్‌దేశం లోని మండీకి చెందిన ద్రుమతీ దేవిది ఇదే ఆరిస్థితి. 2017లో భర్తను కోల్పోయిన ఆమె.. ఒంటరి తల్లిగానే ఐదుగురు పిల్లల్ని పెంచింది. పాలమ్ముతూ, కూలి పనులు చేస్తూ వాళ్లను చదివించింది. అయితే ఆమె నలుగురు కూతుళ్లలో చిన్న కూతురు కరిష్మా ఠాకూర్‌కి భారత సైన్యంలో చేరాలన్నది చిన్ననాటి కల. ఇలా తన కూతురి ఇష్టాన్ని తెలుసుకున్న ద్రుమతి ఆమెను ఇదే దిశగా ప్రోత్సహించింది. ఈ క్రమంలోనే మండీలోని ప్రభుత్వ కళాశాల లో బీఏ చదువుతున్నప్పుడే ఎన్సీసీలో చేరింది కరిష్మ. వాళ్ల కాలేజీ నుంచి ఎన్సిసిలో చేరిన మొదటి విద్యార్థి మా అమ్మాయే! అటు ఆర్మీలో చేరాలని కలతో పాటు పోలీసాఫీసర్ కావాలన్న లక్ష్యాన్నీ పెట్టుకుంది తను. ఈ పరీక్షలకు సిద్ధమవడానికే 20 కిలోమీటర్లు ప్రయాణించేది. ఉదయం 7 గంటలకు ఇంట్లో నుంచి వెళ్తే తిరిగొచ్చే సరికి రాత్రి 7 అవుతుంది. ఏదైతేనేం.. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పరీక్ష రాసి అందులో ఉతీర్ణత సాధించింది. గతేడాదే శిక్షణ పూర్తిచేసుకున్న నా కూతురు ఆర్మీలో లెఫ్టినెంట్‌గా ఉద్యోగం సంపాదించింది. ఓ తల్లిగా ఇంతకంటే గర్వించదగ్గ విషయం ఇంకేముంటుంది అంటూ ఎమోషనల్ అయింది. □

## చెలి చిట్కా

డైనింగ్ టేబుల్ మధ్యలో పుదీనా ఆకును ఉంచితే ఆ వాసనకు ఈగలు, దోమలు దగ్గరకు రావు. □

# వెండి వస్తువులు కొత్తగా..

వర్షాకాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ. ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే. ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పోతుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించవచ్చుంటున్నారు నిపుణులు.

**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తువులపై బాగా మురికి పేరుకుపోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత



పొడిగా ఉన్న మొత్తని వస్త్రంతో తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్లు తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి. □

# పెద్దవారిని పలకరిస్తున్నారా !

ఇంట్లో నానమ్మను ఉపయోగపడని సామానుగా పోలుస్తూ.. పిల్లలు హేళన చేస్తుంటారు. అలాగే భావిస్తూ వాళ్లకు పలక రింపు కరవైతే ఇంటిల్లిపాదీ మధ్య ఉంటూనే వృద్ధులు ఒంటరి తనాన్ని అనుభవిస్తారు. గతకాలానికి సంబంధించిన వివేసాలను మనకు అందించే వారధుల్లాంటి పెద్ద వాళ్లను సంరక్షించాలి. అప్పుడే మరింత కాలం వాళ్లు సంతోషంగా జీవిస్తారు. ఏదైనా ప్రత్యేకదినం లేదా నూతన సంవత్సరం అంటూ జీవితంలో తీర్మానాల పట్టిక తయారు చేస్తుంటాం. కెరియర్, ఆరోగ్యం కోసం ఇకపై ఎలా ఉండాలో ప్రణాళికలు వేసుకుంటాం. అలాగే ఇంట్లో వృద్ధుల సంరక్షణ కోసంకూడా మనకు మనం కొన్ని తీర్మానాలు చేసుకోవాలి. ఇంటిల్లిపాది ఉండగా, ఎవరో ఒకరే కాకుండా ప్రతి ఒక్కరూ



వాళ్లతో ఆత్మీయంగా ఉండాలి. ముఖకవళికలను బట్టి వారి మనసులో ఏముందో గుర్తించడం పిల్లలకూ నేర్పించాలి. శారీరక, మానసికారోగ్యానికి సంబంధించి వారిలో కలిగే చిన్న మార్పును కూడా కనిపెట్టాలి. రోజులో వాళ్ల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తీర్మానం చేసుకుంటే, ఆ సంభాషణలో వారి మనసు అర్థమవుతుంది. పలకరించి కాసేపు మాట్లాడితే చాలు. వారి మనసులో గూడుకట్టుకున్న ఒంటరితనం క్షణాల్లో దూరమవుతుంది.

**అనుభవాలను చెప్పిస్తే..** రోజు వారి నుంచి ఒక జీవితానుభవాన్ని అడిగి తెలుసుకోవాని మనకు మనమే తీర్మానం చేసుకోవాలి. కనీసం వారికి తెలిసిన వ్యక్తుల గురించి వాట్లాడమనడం లేదా ఏదైనా పౌరాణికగాథను చెప్పమనడం.. వంటివన్నీ వారిని మానసికంగా ఉత్తేజితులను చేస్తాయి. ఉత్సాహంగా గతకాలాన్ని నెమరువేసుకుంటారు. అప్పటి అనుభవాలను పంచుకుంటారు. అది వారిని సంతోషంగా ఉంచి ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**కాసేపు నడిపిస్తే...** ఇంటి వరండా లేదా గార్డెన్‌లో పది నిమిషాలు వారిని నడిపించాలనే తీర్మానం తీసుకోవడం కూడా మంచిది. అది వారికి వ్యాయామం అవుతుంది. చెట్ల మధ్య నడిచేటప్పుడు వాళ్ల మనసంతా తేలికగా మారుతుంది. గతంలో వారు చేపట్టిన బాధ్యతలు, పిల్లల పెంపకంలో వాళ్లు తీసుకున్న జాగ్రత్తలను ప్రశంసిస్తూ, ప్రస్తుతకాలంలో వారు గుర్తించిన మార్పులను చెప్పమనాలి. ఇప్పటి పిల్లలు తీసుకోవాల్సి న జాగ్రత్తలతోపాటు సలహాలు, సూచనలూ తీసుకోవాలి. ఇవన్నీ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి. తామెందుకూ పనికిరావడంలేనే ఆత్మన్యూనత ఉంటే దాన్నుంచి బయటపడతారు.

**స్నేహం చేయాలి..** వాళ్ళను స్నేహితులుగా స్వీకరించాలి. ప్రేమించాలి. కెరియర్ లేదా నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను వారితో పంచుకోవచ్చు. సమస్య వివరించి పరిష్కారాన్ని చెప్పమంటే చాలు. అనుభవంతో వాళ్లందించే సలహాలూ ఎంతో ఉపయోగ పడతాయి. జీవితంలో లక్ష్యాలను చేరుకునేలా చేస్తాయి. వారిని అనుభవాలు పాఠాలై ముందుకు నడిపిస్తాయి. వారి నుంచి దొరికే నిస్వార్థమైన ప్రేమతో మనకూ కష్టం వస్తే చెప్పడానికి ఒకరున్నారనే భరోసావస్తుంది. □

# మట్టిలో ఆడనివ్వండి !

పిల్లలు మట్టిలో ఆడుతుంటే.. వద్దని చెప్పేస్తాం. చేతులు మురికి చేసుకుంటున్నారని కానీ, ఇది వారిలో వ్యాధినిరోధక శక్తిని పెంచడమే కాదు... మరెన్నో ఆరోగ్యకర ప్రయోగం అందిస్తుందని తెలుసా?



2024లో ఓ అమెరికన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం.. మట్టిలో ఉండే 'మైకోబ్యాక్టీరియం వాక్సీ' అనే సూక్ష్మజీవులు.. చిన్నారుల శరీరంలోకి ప్రవేశించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయని వెల్లడిస్తోంది. అంతేకాదు, ఇవి సెరటోనిన్ ఉత్పత్తిని పెంచి మానసిక ఆనందాన్నీ పెంచుతాయట. అలర్జీలు, ఆస్తమా వంటి వ్యాధుల ప్రమాదాన్నీ తగ్గస్తాయి. ఇక, మట్టి టెక్స్చర్, చల్లదనం, వాసన.. వంటివి ఇంద్రియజ్ఞానాన్ని ఉత్తేజపరుస్తాయి. ఫలితంగా వారి నాడీ వ్యవస్థ బలోపేతం అవుతుంది. సులువుగా దేన్నైనా గ్రహించగల శక్తీ ఏర్పడుతుందట. అలానే, మట్టితో ఆటలాడుతూ తయార ుచేసే ఇళ్లు, జంతువులు.. వంటి బొమ్మ రూపాలు వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. దీంతో స్క్రీన్ టైమ్ కూడా తగ్గి శారీరకంగానూ చురుగ్గా ఉంటారట. మరి ఇప్పుడైనా వారిని మట్టిలో ఆడని స్తారా? □

# నిద్రలేమిని తరిమేయాలంటే..

సగ్గు బియ్యంతో కిచిడీ, పాయసం ఏది చేసినా సూపర్‌గా ఉంటుంది. పల్చగా జావ కాచి మజ్జగ కలిపి తాగితే రుచి, బలం కూడా. కర్రపెండలతో తయారయ్యే సగ్గుబియ్యంలో ఏమేం సుగుణాలున్నాయో చూదామా..

- తెల్లటి పూసల్లా ఆకట్టుకునే సగ్గుబియ్యం ప్రొటీన్లు, పీచు, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్లతో మంచి పోషకాహారం.
- తక్షణ శక్తినిస్తుంది కనుక ఉపవాసం విరమించాక కిచిడీ లేదా పాయసం చేసి తింటారు.
- వేడి తత్వం వల్ల గోధుమలు సరిపడని వాళ్లకి ఇది మంచి ప్రత్యామ్నాయం.
- ఇవి రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. గుండెజబ్బులను అరికడ తాయి.
- ఇన్సోమ్నియాను పోగొట్టి హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది.
- మెదడుకు మేలు చేస్తుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యల నుంచి ఉపశ మనం పొందుతుంది.
- చర్మ సంరక్షణకు సహాయపడుతుంది. రక్త హీనత సమస్య ఉత్పన్నం కాదు. నరాల వ్యవస్థ మెరుగుపడుతుంది. చుండును పోగొడతాయి. జుట్టు రాలదు.
- చుండ్రును పోగొడ తాయి.జుట్టు రాలదు.
- అరుగుదలను మెరుగుపరుస్తాయి. కడుపుబ్బరాన్ని తగ్గిస్తాయి.
- ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి.
- సన్నగా ఉన్నాం.. కొంచెం ఒళ్లు రావాలి అనుకునే వాళ్లకి సగ్గుబియ్యం తినటం వల్ల ప్రయోజనం ఉంటుంది.
- గర్భిణీలు సగ్గు బియ్యాన్ని ఆహారంలో చేర్చుకోవటం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుంది.
- సగ్గుబియ్యం పొడిని పాలలో కలిపి ఫేస్‌ప్యాక్ వేసు కుంటే ముఖంలో ముడతలు రావు. □



# వంట సులువు

వంట చేయడం పెద్ద ప్రహసనం ఏమీ కాదు.. కూరగాయలు తరగటమే కాస్త కష్టమైన వ్యవహారం. ఆ పనిని తేలిక చేస్తుంది నాన్ ఎలక్ట్రికల్ డబుల్ బ్లేడ్ వెజిటబుల్ చాపర్. కోలగా టిఫిన్ డబ్బాలా కనిపించే ఈ సాధనంలో రెండు బ్లేడులు ఉండటాన కాయ గూరల్ని వేగంగా తరిగేస్తుంది. అప్పుడిక వంట సులువేగా మరి. □



# మహా భారతం

ఆధ్యాత్మికం

సోమకుడనే రాజర్షి ఉంటాడు. ఆయనకు నూరుమంది భార్యలు. కానీ ఒకే ఒక పుత్రుడు. అతనిపేరు జంతుడు. తల్లులందరూ అతన్ని అల్లారు ముద్దుగా పెంచారు. ఒక రోజు ఆ పిల్ల వాని తోడమీద చీమకుట్టింది. వాడు గుక్కపెట్టి ఏడుస్తుంటే తల్లులందరూ తల్లడిల్లి పోయారు. సోమకుని దుఃఖానికి అంతులేదు. మంత్రులతో, ఋత్విజులతో తన బాధను చెప్పుకొని సలహాను కోరాడు ఋత్విజులు రాజుతో, మహారాజా! నీ భార్యలు నూరుమంది సంతానవతులు కావటానికి ఒక యజ్ఞం చేపిస్తాం. ఆ యజ్ఞానికి నియమం నీ ఏకైక పుత్రుడు జంతుడిని యజ్ఞపశువుగా చేసి అతడి కడుపులోని వపను హోమం చేసి ఆ పొగను రాణులందరూ వాసన చూడాలి, అన్నారు. ఆ రాజు అంగీకరించి ఆ యజ్ఞాన్ని జరిపించాడు. నూరుగురు భార్యలు పుత్రుల్ని కన్నారు. వారు పెద్దవారై శౌర్యప్రతాపాలలో తండ్రిని మించిన వారయ్యారు. (అరణ్య పర్వము తృతీయా శ్వాసము (పుట 293) శ్రీమందాంధ్ర భారతము– రామకృష్ణమఠం). ఈ కథను రోమశమహర్షి ధర్మరాజుకు చెబుతాడు). మహాభారతములో ఇలా ఉంది కదా అని ఈనాడు ఎవరైనా అలాంటి యజ్ఞాలను చేపిస్తామంటే ఎవరూ ఒప్పుకోరాదు. అలాంటి మాటల్ని నమ్మి బాగా చదువుకొన్న తల్లితండ్రులు తమ ఇద్దరు కుమార్తెలను చంపుకొన్న ఘటన మదనపల్లెలో జరిగినట్లు పత్రికలు చెబుతున్నాయి. అలాంటి బలులను ఇచ్చి పిల్లలు కల్గని స్త్రీలకు పిల్లలు కలిగేట్టు చేసే సామర్థ్యం ఆనాటి ఋత్విజులకు ఉండిండవచ్చు. పైగా ఆ యజ్ఞాన్ని జరిపించిన ఆ ఋత్విజుడు నరకానికి పోయినట్లు అదే భారతంలోనే స్పష్టంగా ఉంది నరకాగ్నిలోపడి మలమలమాడి పోయినట్టూ ఉంది. అలాంటి సలహాలు ఎవ్వరూ ఇవ్వరాదు, ఎవ్వరూ పాటించరాదు. రామాయణ, భారత, భాగవతాలనుండి అలాంటి వాటిని కాదు తెలివైన వారు గ్రహించాల్సినది. మన జీవితాలు బాగుపడటానికి ఏనాటికైనా ఉపయో కరమైన విషయాలు ఎన్నెన్నో ఉన్నాయి. భారతంలో వాటిని గ్రహించి మనం బాగుపడి, ఇతరులను బాగుపరచాలి. భారత రామాయణాలకు అర్హులైన వారుసులం అనిపించుకోవాలి మూఢ విశ్వాసం కారాదు.

- రాచమడుగు శ్రీనివాస్

# చేపల ఫ్రై రుచిగా..

- ముందుగా చేప ముక్కలను 20 నిమిషాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది.
- చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది.
- ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్ల అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు.
- ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. 4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు.
- నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి.
- ఎక్కువ మోతాదులో చేయాల్సి వస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేస్తే నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు.
- చేపముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. □



# మహిళల వన్డే వరల్డ్ కప్ ఖరారు

## సెప్టెంబరు 30 నుండి ప్రారంభం

## భారత్, శ్రీలంకలో పాల్గొననున్న 8 జట్లు

**న్యూఢిల్లీ:** భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న మహిళల వన్డే ప్రపంచ కప్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించిన తేదీలు, వేదికలను ఐసీసీ ప్రకటించింది. ఈ గ్లోబల్ టోర్నమెంట్ 12 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహించబడుతోంది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఈ మ్యాచ్‌లు భారత్, శ్రీలంకలోని ఐదు నగరాల్లో జరుగుతాయి. వాటిలో బెంగళూరులోని ఎం.చిన్నస్వామి, గౌహతిలోని ఏసీఏ, ఇండోర్‌లోని హోల్కర్, విశాఖపట్నంలోని ఏసీఏవీడీసీఏ, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియాలు ఉన్నాయి. ఈ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఇక



ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30న బెంగళూరులో జరిగే మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. భారత జట్టు ప్రారంభ మ్యాచ్‌లో ఆడనుంది. మొదటి సెమీఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 29న గౌహతి లేదా కొలంబోలో జరుగుతుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది. ఫైనల్‌కు చేరుకునే రెండు జట్లకు సన్నాహాలకు రెండు రోజుల సమయం లభిస్తుంది. మహిళల వన్డే ప్రపంచ కప్ టైటిల్ మ్యాచ్ నవంబర్ 2న బెంగళూరు లేదా కొలంబోలో జరగనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షి ణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు చెందిన 8 జట్లు మహిళల వన్డే ప్రపంచ కప్‌లో పాల్గొననున్నాయి. ఆస్ట్రేలియా ఈ టోర్నమెంట్‌లోకి డిఫెండింగ్ ఛాంపియన్‌గా ప్రవేశించనుంది. కాగా 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఆస్ట్రేలియా ఏడుసార్లు టైటిల్‌ను గెలుచుకుంది. టోర్నమెంట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

# అర్జున్‌పై గుకేష్ తొలి క్లాసికల్ విక్టరీ

## మహిళల ఈవెంట్‌లో హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో 7వ రౌండ్ తర్వాత, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ అద్భుతమైన ఆటతీరుతో క్లాసికల్ చెస్‌లో తొలిసారిగా భారత్‌కే చెందినగ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్‌ని ఓడించాడు. తెల్ల పావులతో ఆడుతూ, గుకేష్ మూడు గంటలకు పైగా వెనుకబడి ఉన్నా కానీ ఒత్తిడిలో కూడా గట్టిగా నిలబడ్డాడు. అర్జున్ తడబడినప్పుడు గుకేష్ ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. 19 ఏళ్ల దొమ్మరాజు ఇప్పుడు




11.5 పాయింట్లతో డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ (11)ను అధిగమించాడు. దీంతో అర్జునన్ 7.5 పాయింట్లతో ఐదవ స్థానానికి పడిపోయాడు. ఇక ఫాబియానో కరువానా 6.5 పాయింట్లతో దిగువన ఉన్న వీ యిని ఓడించి 12.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. నకమురా 8.5 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఇక మహిళల విభాగంలో జు వెంజున్ 11.5 పాయింట్లతో ముందంజలో ఉంది. అన్నా ముజిచుక్ (11) ఆర్మగెడాన్‌లో భారత్‌కు చెందిన కోనేరు హంపి (10.5)ను ఓడించింది. ఆర్. వైశాలి టైమ్ ట్రబుల్‌లో చైనాకు చెందిన లీ టింగ్జీ చేతిలో ఓడిపోయింది.

**మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించడంపై గుకేష్:** 100కి 99 సార్లు, నేను ఓడిపోయేవాడిని. గుకేష్ వరుసగా సాధించిన రెండో క్లాసికల్ విజయం టైబ్రేక్ అవసరం లేదు మరియు ఎరిగైసి చేతిలో రౌండ్ 2లో ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవడం ఇది. రౌండ్ 6లో కార్ల్‌సెన్‌పై తిరిగి విజయం సాధించిన తర్వాత కూడా ఈ విజయం జరిగింది.





**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్-2025 మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో మహిళల విభాగంలో భారత్ షట్లర్ పివి సింధు విజయం సాధించగా, మరో భారత షట్లర్ మాళవిక బన్సోడ్ తప్పుకుంది. అలాగే పురుషుల ఈవెంట్‌లో లక్ష్యసేన్, ప్రణయ్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత రామరాజ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మంగళవారం జరిగిన ఇండోనేషియా ఓపెన్‌లో రౌండ్ ఆఫ్ 32లో జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారాపై జరిగిన మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు విజయం సాధించగా, లక్ష్య సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. గంటా 19 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో సింధు 22-20, 21-23, 21-15 తేడాతో గెలిచింది. తొలి గేమ్‌ను కైవసం చేసుకున్న తర్వాత, వరుస గేమ్‌లలో మ్యాచ్‌ను ముగించే దిశగా దూసుకుపోయింది, కానీ ఒకుహారా తిరిగి పోరాడి నిర్ణయాత్మక స్థానాన్ని సంపాదించుకుంది. మూడవ గేమ్‌లో ఎక్కువ భాగం సింధు స్థిరమైన ఆధిక్యాన్ని కొనసాగించింది, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 ఈవెంట్‌లో రెండవ రౌండ్‌లో స్థానం సంపాదించడానికి తనకు మరియు ఒకుహారాకు మధ్య తగినంత దూరం ఉంచింది. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్య ఈ సీజన్‌లో తన ఐదవ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు, చైనాకు చెందిన షి యు క్వి చేతిలో 11-21, 22-20, 15-21 తేడాతో ఓడిపోయాడు. మరో భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కూడా ఇండోనేషియాకు చెందిన అల్వి ఫర్హాన్ చేతిలో 17-21, 18-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో, దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా యున్ చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి పాలైన తర్వాత అనుపమ ఉపాధ్యాయ నిష్క్రమించింది. స్థానిక క్రీడాకారిణి పుత్రి కుసుమ వార్దానీతో రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో 23 ఏళ్ల మాళవిక 21-16, 16-15 ఆధిక్యంలో ఉండగా, ఆమెమోకాలికి గాయం అయింది. దీంతోటై ప్రారంభమైన 54నిమిషాల నుండి ఆమె వైదొలగాల్సి వచ్చింది. కోర్టు వెనుక నుండి కొట్టిన షాట్‌ను తిరిగి కొట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎడమకాలుజారి మాళవిక కిందపడి గాయం కావడంతో ఆటను కొనసాగించలేకపోయింది. అలాగే థాయిలాండ్‌కుచెందిన సుపానిడా కటేథాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, రక్షితరామ్‌రాజ్‌కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. భారత క్రీడాకారిణి21-14, 15-21, 12-21 తేడాతో ఓడిపోయింది.

# బౌలర్లకు గుడ్ న్యూస్

## సింగిల్‌నఇన్నింగ్స్‌లో రెండు బంతులు

## బౌండరీ లైన్ వద్ద అందుకునే క్యాచ్‌లు

## క్రికెట్ కౌన్సిల్ న్యూ రూల్స్



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురాబోతోంది. ఇది బౌలర్లకు నిజంగా పండగలాంటి వార్తే అని చెప్పవచ్చు. వన్డే క్రికెట్లో గత కొన్ని సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని బ్యాటర్లకు ఉపకరిస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ నిబంధనల్లో పలు కీలక మార్పులను తీసుకురావాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న మూడు రూల్స్ సవరించాలని ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బౌలింగ్ జట్టు సింగిల్ ఇన్నింగ్స్ లో రెండు బంతులు వాడటం, బౌండరీ లైన్ దగ్గర అందుకునే క్యాచులు, కంకషన్ సబ్ స్టిట్యూట్ వాడకం వంటి నిబంధనల్లో మార్పులు చేయనుంది. రెడ్ అండ్ వైట్ బాల్ రెండూ ఫార్మట్లలోనూ ఈ మార్పులు జరుగుతాయి. టెస్టుల్లో జూన్ నుంచే, వన్డే ఫార్మాట్లో జులై నుంచి అమలు కానున్నాయి. ప్రస్తుతం వన్డేల్లో బౌలింగ్ జట్లు రెండు బంతులు వాడుతును న్నాయి. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50వ ఓవర్ వరకు రెండు బంతులు వాడుతూ బౌలింగ్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ నిబంధన మారుతుంది. ఇకపై ఈ రూల్ 35 ఓవర్ల వరకే ఉం టుంది. అంటే 34 ఓవర్లు ముగిసే వరకు ఇరు జట్లు రెండు బంతులను వాడుకుని బౌలింగ్ చేస్తారు. కానీ35వ ఓవర్ తర్వాత 50వ ఓవర్ వరకు ఏదైనా ఒకటే బంతితో బౌలింగ్ చేయాలి. ఒకవేళ వర్షం వల్ల లేదా ఇతర కారణాల వల్ల మ్యాచ్ 35 ఓవర్లకు కుదించినట్లయితే ఇరు జట్లు కేవలం ఒక బంతితోనే బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు జులై 2న జరగనున్న శ్రీలంక బంగ్లాదేశ్ మ్యాచ్ నుంచే అమలు కానుంది. ఈ మార్పు వన్డే ఫార్మాట్ పై ప్రభావం చూపే అవకాశం కూడా ఉంది. అలాగే క్రికెట్లో మరోకీలకమైన కంకషన్ సబ్ స్టిట్యూట్ రూల్ ను కూడా ఐసీసీ సవరించింది. మ్యాచ్ ప్రారంభం అవ్వకముందే ఇరు జట్లు ఐదేసీ సబ్ స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా ఇవ్వాల్సి ఉంటుంది. దీనిలో ఒక వికెట్ కీపర్, ఒక్కో బ్యాటర్, పేస్ బౌలర్, స్పిన్నర్, ఆల్‌రౌండర్ ఉండాల్సిందే. మ్యాచ్ ఆడుతుండగాప్లేయర్ గాయపడి మైదానాన్ని వీడితే ఇంకో ఆటగాడిని అతని స్థానంలో కంకషన్ గా తీసుకుంటారు. ఇలా కంకషన్ గా వచ్చిన ప్లేయర్ బౌలింగ్ లేదా బ్యాటింగ్ చేయవచ్చు. ఇక ఈ కొత్త నిబంధనలు జూన్ 11 నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. లార్డ్స్ వేదికగా ఈ ప్రతిష్టాత్మక మ్యాచులో ఆస్ట్రేలియా సౌతాఫ్రికా తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచులో నిబంధనలు మార్పులేవి ఉండటం లేదు. తాజా డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్లో ఈ సవరించిన నిబంధన అమలు చేయనున్నారు అలాగే రివ్యూ, బౌండరీ లైన్ వద్ద క్యాచ్స్ అంశాల్లోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం.

# క్వార్టర్ ఫైనల్స్‌కు సిన్నర్



**న్యూఢిల్లీ:** రోలాండ్ గారోస్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. పారిస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో 17వ సీడ్ ఆండ్రీ రుబ్లెవ్‌ను 6-1, 6-3, 6-4 తేడాతో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ ఓడించాడు. దీంతో తన కెరీర్‌లో 11వ గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు, రోలాండ్ గారోస్‌లో మూడవ స్థానానికి చేరుకున్నాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లో సిన్నర్ వరుసగా 18వ మ్యాచ్ విజయం ఇది. సిన్నర్ ఇప్పటివరకు పారిస్‌లో 12 సెట్లలో కేవలం 30 ఆటలను మాత్రమే కోల్పోయాడు. గ్రాండ్ స్లామ్ ఈవెంట్లలో తన విజయ పరంపరను విస్తరించడం ద్వారా, ప్రపంచ నంబర్ 1 ఓపెన్ యుగంలో తొమ్మిదవ అజేయ స్థానం కోసం ఆండ్రీ అగస్సీ, బోరిస్ బెకర్, మాట్స్ విలాండర్‌లను సమం చేశాడు. మరో నాలుగు విజయాలు సాధిస్తే అతనికి తొలి రోలాండ్‌గారోస్ టైటిల్ మాత్రమే కాకుండా, ఆ అద్భుతమైన జాబితాలో ఏడవ స్థానాన్ని సాధించిన ఏకైక వ్యక్తిగా కూడా నిలవనున్నాడు. కాగా 2022 తర్వాత తొలిసారిగా తన సొంత మూడో రోలాండ్ గారోస్ క్వార్టర్ ఫైనల్ కోసం బిడ్డింగ్ చేస్తున్న రుబ్లెవ్ మ్యాచ్ అంతటా ఫస్ట్‌స్ట్రైక్‌ను కొనసాగించాడు. కానీ ఇటాలియన్ ఆటగాడు అరగంటలో మొదటి సెట్‌ను ముగించడంతో సిన్నర్ సొంత స్ట్రైక్‌ల ద్వారా పూర్తిగా అవుట్ అయ్యాడు. అయితే సిన్నర్ మూడు సెట్లలో 25 విన్నర్లను కొట్టాడు. రెండు గంటల మ్యాచ్‌లో ఎప్పుడూ సర్వీస్‌ను కోల్పోలేదు. చివరి రెండు సెట్లలో కలిపి ఒకే ఒక బ్రేక్ పాయింట్‌ను మాత్రమే ఎదుర్కొన్నాడు. అది మూడవ సెట్‌లో 2-2తో వచ్చింది, కానీ రుబ్లెవ్ రెండవ సర్వ్‌లో బ్యాక్‌హ్యాండ్ రిటర్న్‌తో కోర్టును కనుగొనలేకపోయాడు. మ్యాచ్‌లో 17వ సీడ్ ఆటగాడు చేసిన 39 అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లలో ఇది ఒకటి. కాగా ర్యాంకింగ్స్‌లో వరుసగా 52వ వారం నంబర్ 1గా నిలిచిన సిన్నర్, తదుపరి ఎటిపి హెడ్2హెడ్ సిరీస్‌లో 3-1తో ఆధిక్యంలో ఉన్న అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు. ప్రపంచ నంబర్ 62 బుబ్లిక్ గతంలో ఐదవ సీడ్ జాక్ డ్రేపర్‌ను ఓడించి చరిత్రలో సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి కజకిస్తానీ వ్యక్తిగా నిలిచాడు.

# వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆరంభంలోనే తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. దీంతో ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు,చివరకు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచి ఇంట్రాడేలో 81,774.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ప్రధాన షేర్లలో అమ్మకాలతో డీలా పడిన సూచి 80,575.09 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 636 పాయింట్ల నష్టంతో 80,737 వద్ద ముగిసింది. నిఫ్టీ 174 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది. అదానీ పోర్ట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం షేరు మాత్రమే లాభపడిం ది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.56 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద కొన సాగింది. ఆల్‌టైం గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రధాన షేర్లు రాణించడంతో బ్యాంక్ నిఫ్టీ ఆల్ టైం గరిష్ఠాన్ని తాకింది. ఓ సమయంలో 56,161.40 వద్ద తాజా రికార్డును నెలకొల్పింది. తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకుంది. కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు గత రెండు ట్రేడింగ్ సెషన్ల నుంచి వరుసగా అమ్మకాలకు దిగారు. సోమవారం రూ.2,589 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇది స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్లలో



బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 0.57 శాతం పెరిగి 65 డాలర్లకు చేరింది. ఒపెక్+ దేశాల నుంచి ఊహించిన దానికంటే తక్కువ ఉత్పత్తి నమోదు కావడం, రష్యాఉక్రెయిన్ యుద్ధ ఆందోళనలు.. వంటివి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.

# భారత్‌తో త్వరలో ట్రేడ్ డీల్.. అమెరికా మంత్రి

**వాషింగ్టన్, జూన్ 3:** భారత్‌లో ట్రేడ్ డీల్ మరెంతో దూరంలో లేదని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన భారత్-అమెరికా వ్యూహాత్మక భాగ స్వామ్య వేదిక నాయకత్వ సదస్సు లో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చలు చివరిదశకు చేరిన వేళ ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇవి అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాన్ని మీరు ఆశించ వచ్చు. భారత్ సరైన వ్యక్తిని ఎంపిక చేసి పంపిస్తే, మా నుంచి చర్చలకు తగిన వ్యక్తిని పంపిస్తాం. అమెరికాతో ముందు ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకొన్న దేశాలకు మెరుగైన డీల్ లభిస్తుంది. జులై 4 నుంచి 9లోపు వచ్చే వారికి ఆ అవకాశం అందుకోవచ్చు అని లుట్నిక్ తెలిపారు. భారత్ కూడా ఈ వాణిజ్య ఒప్పందంపై ఆశాభావంగా ఉంది. ఇప్పటికే ప్రతిపాదిత ఒప్పందంపై న్యూఢిల్లీ చురుగ్గా పనిచేస్తోంది. దీనిపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



మాట్లాడుతూ, ఇరు దేశాలు కలిసి పని చేయడంపై ఓ అభిప్రాయానికి వచ్చాయి. పరస్పరం మార్కెట్లలోకి ఇరుదేశాల వ్యాపారాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. మేము ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా నుంచి వచ్చిన ఓ బృం దం న్యూఢిల్లీలో పర్యటిస్తోంది. ఈ క్రమంలో చర్చలను ముందుకు తీసుకెళ్లి, జూన్ చివరికి వీటిని ఒకొలిక్కి సుదీర్ఘకాలంగా జరుగుతున్న చర్చ లను ముందుకు తీసుకెళ్లినట్లు వెల్లడించారు. సమీప భవి ష్యత్తులోనే భారత్- తేనున్నాయి. 26శాతం ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు కోసం భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# ఐదేళ్లలో 50 ఎయిర్‌పోర్టులు

**న్యూఢిల్లీ, జూన్ 3:** దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేసి మొత్తం ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను 212కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం (ఐఎటిఎ) వార్షిక సమావేశంలో ఈ మేరకు కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ విస్తరణలో ఉడాన్ పథకం కీలకంగా వ్యవహారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దేశం అంతటా ప్రజలకు మరింత చౌకగా, అందుబాటు ప్రాంతాల్లో విమానప్రయాణం చేసేలా ఉడాన్ పథకం సంస్కరణలు తీసు కొస్తోంది. ఈ పథకం ప్రారంభించి నప్పటి నుంచి 619 కొత్త మార్గాలను నెట్‌వర్క్‌లో జోడించింది. ఇది చిన్న పట్టణాలు, నగరాలకు ప్రత్యక్ష విమాన కనెక్టివిటీని పొందేందుకు దోహదపడుతుంది. విమానాశ్రయాల సంఖ్యను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించడంతోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి చెప్పారు. ప్యాసింజర్ కనెక్టివిటీకి మించి భారత్ గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్ (ఎంఆర్ఒ) హబ్‌గా కూడా నిలదొక్కుకుంటోంది. 2031 నాటికి ఎంఆర్ఒ విభాగం 4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. దేశీయ, అంతర్జాతీయ విమానాల నిర్వహణ అవసరాలను తీర్చే ప్రపంచ స్థాయి సౌకర్యాలను సృష్టించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.



# 300 మందికి మైక్రోసాఫ్ట్ ఉద్వాసన

**ముంబై, జూన్ 3:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ మైక్రోసాఫ్ట్ తాజాగా 300 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు కొన్ని నివేదికలు తెలిపాయి. మే నెలలో దాదాపు 6వేల మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిపిన కొన్ని రోజుల్లోనే ఇలా మరో 300 మంది ఉద్యోగాలు కట్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. ఈ తొలగింపులు సంస్థ విస్తృత సంస్థాగత పునర్నిర్మాణానికి అనుగుణంగా ఉన్నాయని కంపెనీ తెలిపినట్లు తెలిసింది. ఈ లేఆఫ్స్ ద్వారా కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, దీర్ఘకాల ప్రాధాన్యతలపై వనరులను కేంద్రీ కరించడం లక్ష్యంగా పెట్టుకు న్నట్లు పేర్కొంది. ఇటీవల టౌన్ హాల్‌లో మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఉద్యోగుల తొలగింపులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ లేఆఫ్స్ పనితీరుకు సంబంధించినవి కావని, వ్యూహాత్మక మార్పులో భాగంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కృత్రిమ మేథ సామర్థ్యాలను మైక్రోసాఫ్ట్ వేగంగా విస్తరిస్తోంది. దాంతో ఎఐ మౌలిక సదుపాయాలు, దానిఅభివృద్ధి కోసం భారీగా పెట్టుబడులు పెడు తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వివిధ ప్రాజెక్ట్‌ల్లో దాదాపు 30శాతం కోడ్ రాయడానికి సహాయపడుతుందని సత్య నాదెళ్ల తెలిపారు. ఇది ఆటోమేషన్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై అధికంగా ఆధారపడడాన్ని సూచిస్తుందని




పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ తాజాగా ప్రకటించిన లేఆఫ్స్‌లో ఏ కేటగిరీ ఉద్యోగులను తొలగించిందో పేర్కొనప్పటికీ, క్రితం తొలగింపులో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లను లక్ష్యంగా చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడంలో ఎఐ అసిస్టెడ్ కోడింగ్ టూల్స్‌ను మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్‌తో సహా ఇతర సంస్థలు ఎంచుకుంటున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంతర్గతంగా సంస్థల్లో తక్కువ మంది సిబ్బంది నియామకానికి కారణమవుతుందని సేల్స్‌ఫోర్స్ గత వారం తెలిపింది.

# పెరగనున్న ఉల్లి, టమాటా ధరలు!

**ముంబై, జూన్ 3:** ప్రస్తుతం కాస్త చౌకగా లభిస్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్‌లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుందని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరో వైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి.రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, అది ఇప్పుడు కిలోకు రూ.35కి పెరిగింది.



# తగ్గనున్న వంట నూనెల ధరలు!

**న్యూఢిల్లీ, జూన్ 3:** ముడి వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వచ్చే రెండు వారాల్లో రిటైల్ స్థాయిలో వంట నూనెల ధరలు 5-6శాతం తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో దాదాపు 17శాతం పెరిగిన వంట నూనె ధరలు ఎట్టకేలకు దిగివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇది సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందని భావిస్తున్నట్లు నిపుణులు వెల్లడించారు. తగ్గిన సుంకాలవల్ల కలిగే ప్రయోజనం మరో 15 రోజుల్లో రిటైల్ ధరల్లో ప్రతిఫలిస్తుందని భావిస్తున్నారు. హోల్‌సేల్ మార్కెట్లు ఇప్పటికే ధరలు తగ్గుముఖం పట్టే సంకేతాలను చూపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు తెలియచేస్తున్నాయి. ధరలదిద్దుబాటు కేవలం దిగుమతి చేసుకునే నూనెలకే పరిమితం కాదని కూడా తెలిపాయి. దిగుమతులపై ఆధారపడని ఆవనూనె కూడా వంటనూనెలపై కూడా 3-4శాతం తగ్గు దలను చూడవచ్చని తెలిపాయి. ముడి వంట నూనె, రిఫైన్డ్ ఆయిల్ సుంకాల మధ్య వ్యత్యాసం 12.5శాతం నుంచి 22.5 శాతానికి పెరగడం వల్ల కంపెనీలు ముడినూనెను దిగుమతి చేసుకుని దేశీయంగా శుద్ధి చేయడం చాలా ఖర్చుతో కూడుకుంది. అయితే తాజాగా 10 శాతం సుంకం తగ్గింపు నిర్ణయం ఈ విభాగంలోని వ్యాపారాలకు బూస్ట్‌గా నిలుస్తుందని కూడా తెలిపాయి. ప్రభుత్వ నిర్ణయంతో వంట నూనెల దేశీయ రిటైల్ ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.